**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ **సారథి**

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక




చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 05-09-2025 | సంపుటి : 11 | సంచిక : 208 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం.. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల ఉచిత వైద్యం..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ఈ హెల్త్ పాలసీ వర్తించనుంది.రాష్ట్ర వ్యాప్తంగా 2,493 నెట్వర్క్ ఆసుపత్రుల్లో హైబ్రిడ్ విధానం ద్వారా ప్రభుత్వం ఉచిత వైద్యసేవలు అందజేయనుంది. హైబ్రిడ్ విధానం కిందే మొత్తం 3,257 చికిత్సలను పూర్తి ఉచితంగా అందిస్తారు. ప్రీ-ఆథరైజేషన్ మేనేజ్మెంట్ ద్వారా కేవలం 6 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసే విధానం అమల్లోకి రానుంది. రూ.2.5 లక్షల లోపు ఖర్చులను ఇన్సూరెన్స్ కంపెనీలు భరించనున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చులు భరించనుంది. ఈ కొత్త పథకం 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల ఇతర కుటుంబాలకు వర్తించనుంది.మరోవైపు, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్) విధానంలో రాష్ట్రంలో 10 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలలో కొత్త వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ఎఫ్పీ జారీ చేసేందుకు కేబినెట్ అనుమతించింది.అలాగే కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. నిల్వలు ఉండీ యూరియా అడ్జస్ట్ చేయలేకపోతున్నారని.. వైసీపీ అసత్య ప్రచారాన్ని కంట్రోల్ చేయడంపై దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం. వైసీపీ దుష్ప్రచారాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలని సూచించారు. సుగాలీ ప్రీతి కేసులో సీబీఐ విచారణ జరపాలని.. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ కు లేఖ రాయాలని సీఎం అధికారును ఆదేశించారు. సోషల్ మీడియా అడ్మిన్ బాధ్యతాయుతంగా ఉండేలా చూడాలని సూచించారు. కుప్పం కాలువలోకి నీళ్లు రావడం లేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

## వరదల్లో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి



కామారెడ్డి(విజయసారథి): నిజామాబాద్ జిల్లా కామరెడ్డి పట్టణాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ఇటీవల జరిగిన వరద తాకిడి ప్రాంతాలలో పర్యటించి రైతుల పంట నష్టం గురించి మాట్లాడడం జరిగింది. రైతులకు పంట నష్టం పూర్తి పరిష్కారం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. అలాగే వరద తాకిడి ప్రాంతాలలో స్కూలు పిల్లలకు జరిగినటువంటి పుస్తకాలు, నోటుబుక్కులు దాతల సహకారంతో ఎస్పీ, కలెక్టర్ కు అందజేయవలసిందిగా తెలపడం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిఇన్చార్జి మంత్రి సీతక్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సుగాలి ప్రీతి కేసుపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం



అమరావతి, సెప్టెంబర్ 04: సుగాలి ప్రీతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుగాలి ప్రీతి కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో విచారణ జరపాలని ఆ సంస్థ డైరెక్టర్కు లేఖ రాయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రోజే సీబీఐకి ఆ లేఖ రాయాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా విషయంలో మన వద్ద నిల్వలు ఉండి కూడా రైతులకు అడ్జస్ట్ చేయలేక పోతున్నామన్నారు.ప్రస్తుతం యూరియాను అన్ని ప్రాంతాలకు పంపుతున్నారని పేర్కొన్నారు. మన వద్ద యూరియా ఉంది.. కానీ ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారంపై దృష్టి పెట్టి.. దానిని కంట్రోల్ చేయాలని సీఎం ఆదేశించారు. సోషల్ మీడియా అడ్మిన్కు బాధ్యత ఉండే విధంగా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. యూరియా పంపిణిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు సైతం స్పందించాలని స్పష్టం చేశారు. ఇది మనందరి బాధ్యతగా పరిగణించాలని సూచించారు.కుప్పంలోని కాలువలోకి నీళ్లు రావడం లేదంటూ అసత్య ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా చేశారన్నారు. కానీ అది నిజం కాదని చెప్పారు. ఇది జనం నమ్మే వరకు వెళ్లనివ్వకూడదంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలిపారు. మనం జాగ్రత్తగా ఉంటే.. ఇటువంటి అసత్య ప్రచారాన్ని ముందుగానే గుర్తించి కంట్రోల్ చేయొచ్చన్నారు.భవనాల క్రమబద్ధీకరణ విషయంలో ఇక ముందు జాగ్రత్త వహించాలన్నారు. ఇష్టం వచ్చినట్టు నిర్మాణాలు చేసి భవనాలు క్రమబద్ధీకరణ చేయమని అడిగితే ఎలా అని సీఎం చంద్రబాబు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమం సెప్టెంబర్ 10వ తేదీన నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంపై మంత్రులతో కమిటీని పార్టీ హైకమాండ్ వేసిన సంగతి తెలిసిందే. మరోవైపు విలేజ్ మార్ట్లు రద్దు చేయాలంటూ ఈ కేబినెట్ సమావేశానికి ముందు విద్యా , ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ను కలిసి హోం మంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.


# 22 నుంచి అమల్లోకి కొత్త జీఎస్టీ

ముంబై, సెప్టెంబర్ 4, ఊహించినట్టుగానే గేమ్ఛేంజర్ లాంటి నిర్ణయాలను ప్రకటించింది జీఎస్టీ కౌన్సిల్. రైతులు, సామాన్య-మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొచ్చింది. కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లను సెప్టెంబర్ 22నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్ర ప్రభుత్వం.దేశ ప్రజలకు సూపర్ గుడ్న్యూస్ చెప్పింది కేంద్రం. జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వం.. నిత్యవసర వస్తువులపై కలలో కూడా ఊహించనివిధంగా పన్నులను తగ్గించింది. కొన్నింటిపై అయితే మొత్తం జీఎస్టీనే ఎత్తేసింది. కేవలం రెండే రెండు స్లాబులను ప్రకటించింది. ఒకటి ఐదు శాతం, రెండోది 18శాతం.. అయితే, లగ్జరీ ఐటెమ్స్పై 40 పర్సెంటేజ్ విధించింది.33 ప్రాణాధార ఔషధాలు, లైఫ్-హెల్త్-టర్మ్ బీమా పాలసీలు, పర్సనల్-లైఫ్ ఇన్సూరెన్స్లపై పూర్తిగా ఊుని ఎత్తేసింది కేంద్రం. అలాగే, స్టూడెంట్స్కి అవసరమైన మ్యాప్స్, చార్ట్స్, గ్లోబ్స్, పెన్సిల్స్, షార్ప్నర్స్, ఎరైజర్స్, నోట్బుక్స్పై ఊుని పూర్తిగా తొలగించింది. గతంలో వీటన్నింటిపై 5నుంచి 12శాతం ఊు ఉండేది.నిత్యవసరాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పాల ఉత్పత్తులు, బేబీ కేర్, ఫర్టిలైజర్స్.. ఇలా అనేక వస్తువులపై ఇప్పటివరకు 12 నుంచి 18శాతమున్న ఊుని 5శాతానికి తగ్గించింది. ఇందులో హెయిర్ ఆయిల్, టూత్పేస్ట్, సబ్బులు, టూత్బ్రెష్లు, షేవింగ్ క్రీమ్.. బటర్, నెయ్యి, చీజ్, డెయిరీ ప్రొడక్ట్స్, ప్రీప్యాక్డ్ నమ్కీన్స్, కాఫీ-టీ ఉత్పత్తులు.. ప్యాకేజ్డ్ చపాతీ, రోటీ, పరోటా.. డ్రై ఫ్రూట్స్ అండ్ నట్స్.. సీ-ఫుడ్.. ఐస్క్రీమ్స్, ఫ్రొజెన్ ఫుడ్స్.. ఫ్రూట్ డ్రింక్స్, బేవరేజెస్.. బేకరీ ఉత్పత్తులు, చాక్లెట్స్, పన్నీర్-చెనా, సాస్ అండ్ సలాడ్స్, జామ్ అండ్ జెల్లీస్, ప్లాంట్ బేస్డ్ మిల్క్.. చిన్నపిల్లలకు వాడే నాప్కిన్లు, డైపర్లు, ఫీడింగ్ బాటిల్స్.. డయాగ్నోసిస్ పరికాలు, మెడిసిన్స్, పరికరాలు, కళ్లద్దాలు.. ట్రాక్టర్ విడిభాగాలు.. సైకిల్స్.. బయో పెస్టిసైడ్స్, బిందుసేద్యం పరికరాలు ఉన్నాయి.ఆ తర్వాత 18శాతం స్లాబ్.. ఇందులో సిమెంట్, టూవీలర్స్ అండ్ త్రీవీలర్స్, చిన్న కార్లు, 350 సీసీ కంటే తక్కువ వాహనాలు, ఏసీలు, టీవీలు, క్లీనింగ్ ఉత్పత్తులు, మానిటర్స్ అండ్ ప్రొజెక్టర్స్ ఇందులో ఉన్నాయి. గతంలో వీటన్నింటిపై 28శాతం ఊు ఉండగా.. దాన్నిప్పుడు 18శాతానికి తగ్గించారు.

# వరద సంక్షోభానికి కారణం అక్రమ చెట్ల నరికివేతే..

## సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఉత్తర భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాలలో వరదలు విధ్వంసం సృష్టించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటంతో పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. ఈ పిటిషన్పై విచారణ చేసిన సుప్రీంకోర్టు ప్రకృతి విపత్తులపై ఆందోళన వ్యక్తం చేసింది. కొండప్రాంతాల్లో అక్రమంగా చెట్లు నరికేయడం వల్లే ఇంతటి స్థాయిలో వరదలు విరుచుకుపడ్డాయని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హిమాచల్ ప్రదేశ్లో వరదల వల్ల పెద్ద సంఖ్యలో కలప దుంగలు కొట్టుకుపోతున్న వీడియోలను ప్రస్తావిస్తూ.. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని.. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది.



కొండ ప్రాంతాల్లో పర్యావరణ క్షీణతపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్లతో కూడిన ధర్మాసనం ఉత్తరభారతంలో నమోదవుతున్న వరస విపత్తులపై ఆందోళన వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఇలా వ్యాఖ్యానించారు, 'ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్లలో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు మనం చూశాం. మీడియాలో వస్తున్న అనేక కథనాలు, వీడియోల్లో వరద నీటి ప్రవాహంతో పాటుగా పెద్ద ఎత్తున్న కలపదుంగలు కొట్టుకొచ్చాయి. ఆ ప్రాంతాల్లో చెట్లను విస్తృతంగా నరికివేయడం వల్లే ఇదంతా జరిగినట్లు కనిపిస్తోందని' అన్నారు.ఈ అంశంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన సుప్రీం కోర్టు దీనిని తీవ్రమైన సమస్యగా అభివర్ణించింది

# నక్సల్స్ వ్యవస్థ నిర్మూలించే వరకూ విశ్రమించం: అమిత్ షా

ఛత్తీస్గఢ్: దేశంలో నక్సల్స్ వ్యవస్థను నిర్మూలించే వరకూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విశ్రమించదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నక్సల్స్ లొంగిపోతే మంచిదని, లేదంటే వాళ్లని పట్టుకునే లేదా నిర్మూలించే వరకూ ఆగబోమని అమిత్ షా తేల్చి చెప్పారు. ఛత్తీస్గఢ్లోని కర్రెగుట్ట కొండపై 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను విజయవంతంగా నిర్వహించినందుకు భద్రతా బలగాలను అమిత్ షా అభినందించారు. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఛత్తీస్గఢ్ పోలీసులు, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , కోబ్రా బెటాలియన్ల సిబ్బందిని ఆయన సత్కరించారు. భారతదేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు.'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్' సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని అమిత్ షా వ్యాఖ్యానించారు. అడుగడుగునా వేడి, విపరీత వాతావరణ, భౌగోళిక పరిస్థితుల్ని ఎదుర్కొని భద్రతా దళాలు ధైర్యంతో ఆపరేషన్ నిర్వహించి ఒక ప్రధాన నక్సల్ బేస్ క్యాంప్ను విజయవంతంగా ధ్వంసం చేశాయని అమిత్ షా కొనియాడారు. కర్రెగుట్ట కొండపై స్థాపించబడిన లెఫ్ట్ వింగ్ తీవ్రవాదుల మెటీరియల్ డంప్, సరఫరా చైన్ ను ఛత్తీస్గఢ్ పోలీసులు, అఖీఖఈ, ఆఖీఉ, అనీఃఖీం సిబ్బంది ధైర్యంగా ధ్వంసం చేశారని చెప్పారు.పాఠశాలలు, ఆసుపత్రులను మూయించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకోవడం ద్వారా దేశంలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో నక్సల్స్ తీవ్ర నష్టం కలిగించారని కేంద్ర హోం మంత్రి అన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల కొనసాగింపు కారణంగా, పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకూ విస్తరించి ఉన్న 6.5 కోట్ల మంది ప్రజల జీవితాల్లో 'కొత్త సూర్యోదయం' వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో తీవ్రంగా గాయపడిన భద్రతా సిబ్బందికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా ఈ ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 22 నుంచి దసరా ఉత్సవాలు.. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు: మంత్రి ఆనం

విజయవాడ, సెప్టెంబర్ 04: ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 11 రోజుల పాటు 11 అలంకారాల్లో దుర్గమ్మ వారు దర్శనమివ్వనున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఇంద్రకీలాద్రి దిగువనున్న జమ్మిదొడ్డిలోని దుర్గ గుడి ఈవో కార్యాలయంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనార్థం లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి



తరలి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది తలెత్తకుండా దుర్గమ్మ వారి దర్శనం సాఫీగా అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అందులో భాగంగా త్వరలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్తో సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వారి సలహాలు, సూచనలతో భక్తులు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్, దుర్గ గుడి ఈవో శీను నాయక్తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.దసరా నవరాత్రుల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. వివిధ రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి రానున్నారు. అలా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

శుక్రవారం 05-09-2025

## కుటుంబ రాజకీయాలకు బలేనా

రాజకీయం.. దాని పేరే రాజకీయం. ఎన్నో యుగాలుగా ఈ రాజకీయం రాజ్యమేలుతూ వస్తోంది. ఆధిపత్యం కోసం.. అధికారం కోసం నడిచే సమరమే రాజకీయం. ప్రజలకు సేవ చేయాలనుకునేవారు రాజకీయాల్లోకి వస్తారు. కానీ ఒక్కొక్కరిది ఒక్కో మార్గం. మనుషులను, వ్యవస్థలను, చివరకు కుటుంబాలను అడ్డగోలుగా చీల్చేస్తుంది రాజకీయం. అలనాటి గాంధీ కుటుంబం నుంచి.. తాజాగా నేటి కేసిఆర్ కుటుంబం వరకు రాజకీయ చీలికలు కొనసాగుతూనే ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత సస్పెండ్ కావడంతో దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. తెలుగు నాట నందమూరి తారక రామారావు, చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబాల్లో సైతం చీలిక వచ్చిన విషయాన్ని ఎక్కువ మంది ప్రస్తావిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ కు దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఆ రెండు పార్టీలకు ఉమ్మడి ప్రత్యర్థి చంద్రబాబు. ఆపై కాంగ్రెస్ పార్టీ అంటే విపరీతమైన ద్వేషం. బిజెపి విషయంలో సరైన స్టాండ్ లేదు. తమ సొంత రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారన్న విమర్శ అటు కెసిఆర్, ఇటు జగన్మోహన్ రెడ్డి లపై ఉంది. ముందుగా కేసిఆర్ అధికారానికి దూరమయ్యారు. తరువాత జగన్మోహన్ రెడ్డి వంతు వచ్చింది. రాజకీయంగా ఇద్దరి పరిస్థితి గడ్డు స్థితిలో ఉంది. పైగా సమీప బంధువులు, కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అలా సొంత కుటుంబ సభ్యులే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నారు. అయితే తాజాగా తెలంగాణలో సొంత కుటుంబ సభ్యులపై విమర్శలు చేశారు కేసీఆర్ కుమార్తె కవిత. అయితే ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి సోదరి షర్మిల సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య భావ సారూప్యత కొనసాగుతోంది.తెలంగాణలో కెసిఆర్ కుమార్తె సొంత పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆమె అదే పార్టీకి చెందిన తమ సమీప బంధువు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో ఆమె పై సస్పెన్షన్ వేటు పడింది. ఆమె సైతం తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే గత కొంతకాలంగా ఆమె సొంత కుటుంబ సభ్యులపై విరుచుకుపడుతున్నారు. అయితే హరీష్ రావు తో పాటు సంతోష్ రావులపై విమర్శలు చేయడంతో ఆమె అసలు అజెండా బయటపడింది. వారిద్దరి కారణంగానే ఆమె గత కొద్ది రోజులుగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఏపీలో సైతం హరీష్ రావు మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవినాష్ రెడ్డి రూపంలో ప్రతి బంధకం ఏర్పడింది. తెలంగాణలో కెసిఆర్ ను అడ్డం పెట్టుకొని హరీష్ రావు భారీ అవినీతికి తెర తీసారని కవిత చెబుతున్నారు. అదే మాదిరిగా ఏపీలో సైతం అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని అడ్డం పెట్టుకొని హత్య రాజకీయాలకు పాల్పడ్డారని షర్మిల ఆరోపిస్తున్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రధాన నిందితుడని.. ఆయనను జగన్మోహన్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని 1995లో ప్రత్యేక పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీలో తిరుగుబాటు జరిగింది. చంద్రబాబు చేతిలోకి తెలుగుదేశం పార్టీ వచ్చింది. అయితే ఎన్టీఆర్ మరణానంతరం నందమూరి హరికృష్ణ టిడిపి నుంచి సస్పెండ్ అయ్యారు. ఏకంగా హరికృష్ణ చంద్రబాబు నాయకత్వాన్ని సవాల్ చేశారు. దీంతో ఆయనపై బహిష్కరణ వేటు పడింది. అటు తరువాత అన్న తెలుగుదేశం పార్టీని స్థాపించారు హరికృష్ణ. కానీ అనుకున్నంతగా సక్సెస్ కాలేకపోయారు. దీంతో తన పార్టీని తెలుగుదేశం పార్టీలో విలీనం చేయవలసి వచ్చింది.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఏపీలో అధికారంలోకి రావడంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అండదండగా నిలిచారు రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత షర్మిలకు తగినంత ప్రాధాన్యం దక్కలేదు. దీంతో ఆమె పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ అధ్యక్షురాలుగా మారారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డి పైనే కాలు దువ్వుతున్నారు.తెలంగాణ తెచ్చిన నేతగా గుర్తింపు పొందారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. తెలంగాణకు తొలిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు. రెండోసారి అధికారంలోకి వచ్చారు. కానీ 2023 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. అప్పటినుంచి ఆ పార్టీ సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇప్పుడు పార్టీ లైన్ దాటిన ఆయన కుమార్తె కవిత సస్పెన్షన్కు గురయ్యారు. కెసిఆర్ కుమార్తెగా, ఉద్యమ నాయకురాలిగా పార్టీలోకి వచ్చారు. గత కొన్ని రోజులుగా సొంత పార్టీపై, పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్లు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. తాజాగా హరీష్ రావు, సంతోష్ రావులపై కవిత చేసిన కామెంట్స్ దుమారానికి కారణం అయ్యాయి. దీంతో కెసిఆర్ ఆదేశాల మేరకు ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాజకీయాలను ప్రభావితం చేసిన నేతల కుటుంబాల్లో.. రాజకీయ చీలికలు సర్వసాధారణంగా మారాయి.తద్వారా కుటుంబ రాజకీయాల మూలంగానే రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు నష్టపోయాయి అన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ రాజకీయాలు మూలంగానే ప్రత్యర్థులకు అవి వరంగా మారాయి అని టాక్ వినిపిస్తోంది

# ఆచితూచి కవిత అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 4,హడావిడిగా నిన్న కవితపై గులాబీ పార్టీ సస్పెన్షన్ వేటు విధించింది. సాధారణంగా ఒక కీలక నాయకురాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కచ్చితంగా పార్టీ అధ్యక్షుడు.. కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ అవి లేకుండా సోమా భరత్ కుమార్, తక్కెళ్ళపల్లి రవీందర్రావు సంతకాలు మాత్రమే అందులో ఉన్నాయి. వారిద్దరు కూడా పార్టీకి కార్యదర్శులుగా ఉన్నారు. తనను సస్పెండ్ చేస్తూ లేఖ విడుదల చేసిన భారత రాష్ట్ర సమితి పై కవిత ఆగ్రహం వ్యక్తం చేయొచ్చు. ఇది చెల్లదంటూ పేర్కొనవచ్చు. కానీ అలాంటి పని కవిత చేయలేదు. పైగా భారత రాష్ట్ర సమితి అధిష్టానం దారి తప్పినప్పటికీ.. తను మాత్రం పకడ్బందీ విధానాలతోనే బయటకు వచ్చారు. పక్కాగా రాజీనామా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి ఆమె రాజీనామా చేశారు. ఆ లేఖను పార్టీ అధ్యక్షుడికి పంపించారు. శాసనమండలి సభ్యత్వానికి కూడా కవిత రాజీనామా చేశారు. స్పీకర్ ఫార్మెట్ లోనే రాజీనామా లేఖను పంపించారు.వాస్తవానికి పార్టీకి, శాసనమండలి సభ్యత్వానికి కవిత రాజీనామా చేస్తారని ముందుగా ఊహించిందే. అయితే ఇందులో అసలైన సంచలనం ఏంటంటే.. పార్టీ పేరును కవిత ప్రకటించకపోవడం.. బుధవారం నాటి విలేకరుల సమావేశంలో కవిత తన రాజకీయ పార్టీ పేరును ప్రకటిస్తారని.. తన రాజకీయ కార్య క్షేత్రాన్ని వివరిస్తారని అందరూ అనుకున్నారు. కానీ అలా కాకుండా కవిత పార్టీ విషయంలో.. తన రాజకీయ విషయంలో ఇప్పటికీ సస్పెన్స్ కొనసాగిస్తూనే ఉన్నారు. కాకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఆమె కార్యక్రమాలు నిర్వహిస్తారని కార్యకర్తలు చెబుతున్నారు. భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసినప్పటికీ.. శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేసినప్పటికీ చివర్లో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ ఆమె నినాదాలు చేశారుఈ ప్రకారం చూసుకుంటే ఆమె పార్టీ ఏర్పాటు విషయంలో కాస్త నిదానాన్ని పాటించే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు కొన్ని విషయాలలో వేచి చూసే ధోరణి ప్రదర్శిస్తుందని సమాచారం. కొద్దిరోజుల పాటు నిశ్శబ్దంగా ఉండి.. జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి.. ఆ తర్వాత దీపావళి నాటికి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ఆమె అనుచరులు అంటున్నారు. ఒకవేళ అదే గనుక నిజమైతే.. ఈలోపు పార్టీ అధిష్టానం ఆమె మీద ఉన్న ఆగ్రహాన్ని తగ్గించుకుంటే.. మళ్లీ భారత రాష్ట్ర సమితి కండువాను కవిత కప్పుకుంటారని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రాజకీయ పార్టీ పేరును ప్రకటించకుండా.. తన రాజకీయ క్షేత్రాన్ని వెల్లడించకుండా కవిత సస్పెన్స్ కొనసాగిస్తున్నారు. అయితే ఇది ఎక్కడ వరకు వెళ్తుంది.. ఎంతవరకు దారి తీస్తుంది.. అనే ప్రశ్నలకు మాత్రం త్వరలోనే సమాధానం లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



# గుత్తా రాజకీయ ప్రేమలేఖలు



నల్గొండ, సెప్టెంబర్ 4, నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్రెడ్డి ముద్ర. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి సీనియర్ నేతగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన గుత్తా సుఖేందర్ రెడ్డి.. రాజకీయాల్లో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. మూడుసార్లు ఎంపీగా, రెండోసారి శాసనమండలి సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన రాజ్యాంగ బద్ధమైన శాసనమండలి చైర్మన్ గా కొనసాగుతున్నారు. నిత్యం ప్రజాజీవితంలో ఉండేందుకే ఇష్టపడే సుఖేందర్ రెడ్డి.. ముక్కు సూటిగా వ్యవహరిస్తారని పేరుంది. పార్టీల కతీతంగా వివాదారహితుడిగా గుత్తాను నేతలు, కార్యకర్తలు అభిమానిస్తారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నప్పటికీ ఆయన ప్రజా సమస్యలపై స్పందిస్తుంటారు. అవసరమైన సందర్భాల్లో రాజకీయ వ్యాఖ్యలు చేయడంతోపాటు ప్రభుత్వానికి లేఖాస్త్రాలు సంధిస్తున్నారట. ప్రజాపాలనలో ప్రభుత్వం విమర్శలు పాలుకావొద్దని పలు సమావేశాల్లో గుత్తా పరోక్ష హెచ్చరికలు చేశారట. తన రాజకీయ వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలతో సుతిమెత్తని చురకలంటిస్తున్నారట. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లోకీలక వ్యాఖ్యలు. ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద పట్టున్న గుత్తా.. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లో .. కీలక వ్యాఖ్యలు చేశారట. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు పుట్టంగండి నుండి సాగునీటిని విడుదల చేయాలని ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి. దానికి కౌంటర్ గా తనదైన శైలిలో స్పందించిన గుత్తా పుట్టంగండి పంపుహౌజ్ వద్ద ఐదో మోటారు అమర్చేందుకు రూ.148కోట్లు తక్షణమే మంజూరు చేయాలని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఎంఎమ్ఆర్పీ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ లైనింగ్ పనుల విషయంలో కూడా గుత్తా సుఖేందర్రెడ్డి ఇదేరకంగా స్పందించారట. రూ.400కోట్లు లైనింగ్ పనులకు శాంక్షన్ చేశామని మంత్రి ఉత్తమ్ చెప్పినప్పుడు కూడా కేవలం లైనింగ్ మాత్రమే సరిపోదని, కాలువ వెడల్పు కూడా పెంచాలని దానికి తగ్గట్టుగా డిజైన్ చేయాలని సూచించారట. అంతేకాదు ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ఆలస్యం చేస్తోందని, దాని వల్ల కేడర్?లో అసంతృప్తి పెరిగిపోయే ప్రమాదం ఉందని గతంలో గుత్తా హాట్? కామెంట్స్ చేశారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి గుత్తా సుఖేందర్ లేఖ. తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి కూడా గుత్తా సుఖేందర్ లేఖ రాశారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేసిన పనులకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించ లేదు. స్కూల్ బిల్డింగ్ ల నిర్మాణం కోసం అప్పటి కాంట్రాక్టర్లు, స్కూల్ మేనేజ్మెంట్ .. ఎస్ఎంసీ కమిటీలు అప్పుల పాలయ్యాయరని తక్షణమే రూ.361.350కోట్లు చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. మన ఊరు మన బడి బిల్లులు చెల్లించాలని పలువురు కాంట్రాక్టర్లు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సీఎం రేవంత్ కు లేఖ రాయడం వెనక అంతర్యమేమై ఉంటుందని జిల్లాలో చర్చ జరుగుతోందట. ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒరవడిని సృష్టించుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఏ విషయంలో కూడా రాజీపడటంలేదంట. గుత్తా బీఆర్ఎస్లో ఉన్నప్పుడు కూడా పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయట. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు భూసేకరణ విషయంలో గుత్తా చొరవతోనే రైతులను ఒప్పించగలిగారట. కొడుకు గుత్తా అమిత్రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసమా? ఉపాధి హామీ నిధుల పంచాయితీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కౌంటర్గా జిల్లా కలెక్టర్ కు గుత్తా నోటీసులు ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వం తరపున జరిగే ప్రతి కార్యక్రమానికి, జిల్లా మంత్రుల రివ్యూ మీటింగ్లలో పాల్గొంటున్న గుత్తా ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి పరోక్ష చురకలు అంటిస్తూ, విమర్శలు చేస్తున్నారట. తనయుడు గుత్తా అమిత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేయడానికి పెద్దాయన పావులు కదుపుతున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోది. ఇప్పటికే ఆయన కుమారుడు అమిత్ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. అమిత్రెడ్డి పొలిటికల్ ఫ్యూచర్ కోసమే గుత్తా.. రాజకీయ వ్యాఖ్యలతో, ప్రభుత్వానికి లేఖాస్త్రాలతో జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారట. మొత్తానికి ఆయన పొలిటికల్ ప్రేమలేఖల వెనక ఆంతర్యం ఏంటని పొలిటికల్ సర్కిల్స్ చర్చించుకుంటున్నారట. మరికొందరు మాత్రం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖాస్త్రాలతో సరికొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం చుట్టారనీ జిల్లాలో టాక్. మరి సీనియర్మోస్ట్ లీడర్ అయిన గుత్తా వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి

# రైళ్లు నడవక అవస్థలు...

ఆసిఫాబాద్: సికింద్రాబాద్, కాజిపేట, బల్లార్షా మధ్య ఎప్పుడు ఏ రైలు రద్దవుతుంతో తెలియక ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు. ఏడాది కాలంగా థర్డ్ లైన్ పనులు, రైల్వే ట్రాక్ మర మ్మతులు, ఇతర సాంకేతిక కారణాలను సాకుగా చూపుతూ అధికారులు రైళ్లు నిలిపివేస్తున్నారు. గత నెల 29న భారీ వర్షాలు, వాతావరణ మార్పులు అంటూ కరీంనగర్– సిర్పూర్(టి) పుష్పుల్ ప్యాసిం జర్ రైలు, కాజిపేట్–బల్లార్షా రామగిరి ప్యాసిం జరు, కాజిపేట్– సిర్పూర్ (టి) సింగరేణి ప్యాసిం జరు, భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ తోపాటు పలు రైళ్లు ఒక రోజు రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, తిరిగి ఆగస్టు 30న పునఃప్రారంభించారు...సిర్పూర్(టి) వద్ద మూడో రైల్వే లైన్ పనులు మూడో లైన్ పేరుతో...సికింద్రాబాద్– బల్లార్గాల మధ్య నూతనంగా దేప ట్టిన మూడో రైల్వేలైన్ పనులు పూర్తయ్యాయని రైల్వే అధికారులు ప్రకటించారు. కానీ థర్రైన్ పను లు, ఇతర మరమ్మతులు, స్టేషన్లు, ఫ్లైఓవర్ల నిర్మాణం పేరుతో ఈ మార్గంలో ప్యాసింజర్, ఎక్స్ ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నారు. అధికారుల అనాలో చిత నిర్ణయాలతో జిల్లా ప్రయాణికులతోపాటు సరిహద్దున ఉన్న మహారాష్ట్రలోని చంద్రపూర్, గడ్చి రోబి జిల్లాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సరిహద్దుకు సమీపంలో ఉన్న మహారాష్ట్ర లోని గ్రామాల ప్రజలు పట్టణ ప్రాంతాలకు సిర్పూర్(టి), కాగజీనగర్ రైల్వేస్టేషన్ల నుంచే రాకపోక లు సాగిస్తుంటారు.

### మరమ్మతుల పేరుతో రైళ్లు రద్దు చేస్తున్న అధికారులు

### సిర్పూర్(టి) స్టేషన్లో హాల్టింగ్ లేక అవస్థలు

బల్లార్షా వరకు నడిచే రైళ్లలో వందలాది మంది మహారాష్ట్ర నుంచి తెలంగాణకు ప్రయాణిస్తుంటారు.హాల్టింగ్ మళ్లీ ఎప్పుడో..? భాగ్యనగర్ రైలు గతంలో సిర్పూర్ (టి) రైల్వే స్టేషన్ మీదుగా నడిచింది. ప్రస్తుతం సికింద్రా బాద్– కాగజ్ నగర్ వరకు మాత్రమే కొనసా గుతోంది. కాజిపేట్– నాగ్పూర్ ప్యాసిం జర్కు సిర్పూర్(టీ)లో స్టాప్ లేదు.

గతంలో ? నాగ్పూర్ ప్యాసింజర్ గా ఉండగా ప్రస్తుతం కాజిపేట్– నాగ్పూర్ అజ్నీ ప్యాసింజర్ రైలుగా పిలుస్తున్నారు. సిర్పూర్ (టి) రైల్వేస్టే షన్లో గతంలో హాల్టింగ్ ఉన్న భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్, నాగ్పూర్ ప్యాసింజరకు ప్రస్తుతం ఎందుకు హాల్టింగ్ కల్పించడం లేదని స్థానికు లు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో మరిన్ని రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పిం చాలని రైల్వే ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. అలాగే కోవిడ్ సమయంలో మార్చి 2020లో లాక్ డౌన్ విధించగా అప్పుడు రైల్వేశాఖ పలు రైళ్లను రద్దు చేసింది. లాక్ డౌన్ ఆనంతరం పునఃప్రారంభించినా సిర్పూర్(టి)లో ఆపడం లేదు.

## రూ.26.49 కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ రీడెవలప్మెంట్,

వరంగల్, సెప్టెంబర్ 4, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ భారత్ పథకంతో దేశంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నాయి. కొన్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధి చూస్తే ఇది రైల్వేస్టేషనా, లేక విమానాశ్రయమా అనే తరహాలో అప్గ్రేడ్ చేస్తున్నారు. అందుకోసం కొన్ని రోజులపాటు రైల్వేస్టేషన్లకు కొన్ని రైళ్లను దారిమళ్లించడం లాంటివి చేశారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట, కరీంనగర్, మహబూబాబ్ రైల్వే స్టేషన్లను అమృత్భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.త్వరలోనే మహబూబాబాద్ రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. రూ.26.49 కోట్ల వ్యయంతో చేపట్టిన మహబూబాబాద్ రైల్వేస్టేషన్ పనులు దాదాపు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలతో ఈ రైల్వే స్టేషన్ త్వరలోనే ప్రారంభించనున్నారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ బిల్డింగ్, వెయిటింగ్హాల్ పనులు, కవర్ ఓవర్ ప్లాట్ఫాం పనులు పూర్తయ్యాయని తెలిపారు.ఓవరాల్ గా చూస్తే 92 శాతం మేర పని పూర్తయిందని, అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమవుతోందన్నారు. మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఫొటోల్ని కిషన్ రెడ్డి విడుదల చేశారు. తెలంగాణలో రైల్వే సదుపాయాల కల్పనకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు తగిన నిధులు అందించి రైల్వే స్టేషన్ల అప్గ్రేడేషన్ చేస్తున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారుదేశంలోని రైల్వేస్టేషన్లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దీర్ఘకాలిక ప్రణాళికనే ఈ 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' అని చెప్పవచ్చు. ఈ పథకం కింద దేశంలోని కొన్ని రైల్వేస్టేషన్లను ఎంపిక చేసి దశలవారీగా ఒక్కో స్టేషన్కు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి, పునరాభివృద్ధి పనులు చేపడుతున్నారు. గతంలో కంటే రైల్వేస్టేషన్లను మరింత అందంగా, పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండేలా మార్చడమే దీని లక్ష్యం.రైల్వే స్టేషన్లోకి ప్రవేశం, నిష్క్రమణ మార్గాల మెరుగుదల, విశాలమైన వెయిటింగ్ హాళ్లు, పరిశుభ్రమైన ప్లాట్ఫారమ్లు, మరుగుదొడ్లు, రైల్వేస్టేషన్ పైకప్పులు వంటివి పునరుద్ధరిస్తారు.రైల్వే స్టేషన్లకు దగ్గర్లో ఉన్న నగరాలను కలుపుతూ స్టేషన్ బిల్డింగ్ అప్గ్రేడ్ చేస్తారు. ఈ రైల్వేస్టేషన్లను బస్సులు, ఇతర రవాణా వ్యవస్థలతో అనుసంధానం చేస్తారు. అవసరమైన చోట లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తారు. ఉచిత వై–ఫై సదుపాయం, మెరుగైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన రైల్వే స్టేషన్లలో ఎగ్జిక్యూటివ్ లాంజ్లు, బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి పథకం కింద స్థానిక ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించారు. ఫుడ్ కోర్టులు, ఆట స్థలాలు వంటివి ఏర్పాటు చేస్తారు. స్టేషన్ సమీపంలో రోడ్లను వెడల్పు చేయడం, అవసరం లేని నిర్మాణాలు ఉంటే తొలగించడం, ప్రత్యేక పాదచారుల మార్గాలు , మెరుగైన పార్కింగ్, బెస్ట్ లైటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. బ్రెయిలీ సంకేతాలు, స్పర్శతో గుర్తించదగిన మార్గాలు, లిఫ్టులు, ర్యాంప్లు వంటి సదుపాయాలతో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## జర మమ్మల్ని పట్టించుకోండి సార్లు

మహబూబాబాద్, మహబూబాబాద్ పట్టణంలో చెత్త సేకరణ కోసం తడి, పొడి( డస్ట్ బిన్స్ ) బకెట్లు మున్సిపాలిటీ ద్వారా గతంలో ఏర్పాటు చేసిన చెత్త బకెట్లు కాలక్రమమైన కనుమరుగవ్వడం జరిగింది. వార్డులలో ప్రధాన రహదారుల లో ఏర్పాటు చేసినటువంటి చెత్త బకెట్లో ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపాలిటీ వారు ఇచ్చినటువంటి పిలుపుతో ప్రజలంతా సహకరిస్తూ మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన నూతన విధానపు తడి, పొడిచెత్త సేకరణ బకెట్ల లో చెత్తను వేస్తూ మున్సిపాలిటీకి సహకరిస్తూ, శుభ్రతను జీవనశైలిలో భాగంగా అలవాటు చేసుకోవడం జరిగింది. మున్సిపాలిటీ అధికారులు ప్రధాన రహదారుల లో చెత్తను శుభ్రపరుస్తూ, వార్డులలో చెత్త వేసే ప్రాంతంలో బకెట్స్ లేకపోయినా అలవాటుగా అక్కడే పడవ వేయడంతో , ఆ ప్రాంతం చెత్తతో నిండి దుర్వాసనలు వెదజల్లుతూ, అపరిశుభ్రంగా కాలనీలు దర్శనమిస్తు ఉండడంతో పందులు స్వైర విహారం చేస్తూ, ఆ చెత్తా చెదారం వలన ఈగలు, దోమలు అధికముగా పెరుగుతూ, ఇంటి పరిసరాల ప్రాంతాలలో చేరి , కుటుంబాలు అనారోగ్య సమస్యలకు, పరోక్షంగా కారణమవుతున్నాయి.మునిసిపాలిటీ అధికారులు, నామ మాత్రపు శుభ్రాతను పాటిస్తూ, పట్టించుకోక పోవడంతో స్థానికంగా నివసించే ప్రజల ఇండ్లలో బకెట్లు నిండి చెత్త క్రింద పడుతూ, చెత్త నుండి వచ్చే దుర్వాసన లతో బాధపడుతున్నమని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇకనైనను, (డస్ట్ బిన్స్ ) తడి, పొడి చెత్త బకెట్లను అన్ని వార్డులలో ఎక్కువగా ఏర్పాటు చేసి, ప్రతిరోజు చెత్తను తరలించ వలసినదిగా , డ్రైనేజీలు శుభ్రపరచ వలసిందిగా, ప్రజలందరూ మున్సిపాలిటీ అధికారులకు , ప్రజా ప్రతినిధులకు విన్నవించు కుంటున్నారు.

## అండర్ బ్రిడ్జి రహదారిని పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు.

మహబూబాబాద్, :మహబూబాబాద్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా, అండర్ బ్రిడ్జ ప్రాంతంలో నివసించే ప్రజల కాలువల నుండి బయటకు వచ్చే వ్యర్థమైన నీరు, అండర్ బిడ్జ్ సైడ్ గోడల ద్వారా అండర్ బ్రిడ్జ రోడ్డు ప్రాంతంలోకి అధికంగా నీరు రావడం జరుగుతుంది, దానితో అండర్ బ్రిడ్జ రోడ్డు గుంతల మయంగా మారి అండర్ బ్రిడ్జ్ కేంద్రంగా ప్రయాణించే ప్రయాణికులకు ప్రతిరోజు దిన దిన గండంగా మారడం జరుగుతుంది, రోడ్డు మీద ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటంతో అక్కడ ప్రయాణించే ప్రయాణికులకు అగు పడక ప్రయాణించడం తో, ఆ నీరు శరీరం పై పడుతూ, వాహనాలు సర్వీస్ పాయింట్ లకు చేరుతూ వాహన యజమాను దారుల జేబుకు చిల్లులు పడడం జరుగుతుంది, కాలినడకన ప్రయాణించే ప్రయాణికులు ఆ వ్యర్థమైన నీటిలో నడవడానికి అయిష్టత చూపుతూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ యొక్క వ్యర్థమైన నీటిలో కాలి నడక ద్వారా నడిస్తే మా యొక్క ప్రజల బాధ అర్థం అవుతుందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు ,

# ఉపాధ్యాయవృత్తికే వన్నె తెచ్చినమహా మనిషి సర్వేపల్లి రాధాకృష్ణన్



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్నతుడు. పువ్వ పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి.. స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. గురువులకే గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచారు ఆయన..సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 జన్మించి? ఏప్రిల్ 17, 1975 మరణించారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి కూడా. అంతేకాదు భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టినాడని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో(చైనా, పాకిస్తానులతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ 5-9-1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యాభ్యాసము ఎక్కువగా తిరుత్తణి మరియు తిరుపతిలోనే గడిచిపోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు,

## -నేడు ఆయన జయంతి మరియు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగుచోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందాడు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహము జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు కలిగారు.వీళ్లది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారిగా చేయమన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతిలోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ ఈయన చదువంతా ఉపకారవేతనాలతోనే సాగిపోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో ఆయన నేలను శుభ్రపరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రంలో ఎమ్మే పూర్తిచేసిన రాధాకృష్ణన్ ఇరవై ఏళ్ల వయసులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బోధకుడిగా చేరారు. ఆయన పాఠం చెప్పే తీరు విద్యార్థుల్లో ఎంతో ఆసక్తి కలిగించేది. ఆయన రోజులో 12 గంటలపాటు పుస్తకాలు చదువుతూనే ఉండేవారు. ఎన్నో విలువైన వ్యాసాలు, పరిశోధన పత్రాలను రాసేవారు. రాధాకృష్ణన్ మైసూర్ విశ్వవిద్యాలయం, కోల్‌కతా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పదవులు చేపట్టడమే కాదు, ఆంధ్రా యూనివర్సిటీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతి (వైస్‌ఛాన్సలర్) గా పనిచేశారు. రష్యాలో భారత రాయబారిగా కూడా పనిచేశారు.ఆయన రాసిన 'ఇండియన్ ఫిలాసఫీ' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించారు. 'యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్'లో సభ్యుడిగా ఉండి మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు రాధాకృష్ణన్.1952లో మన మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962లో భారత రెండో రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు చేపట్టారు. 1954లో భారతరత్న పురస్కారం దక్కింది. అయినా ఏనాడూ ఆడంబరాలకు పోలేదు.రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగిచ్చేవారు. రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాదు, వారిపై ప్రేమాభిమానాలు చూపేవారు. ఆయన మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్‌గా వెళ్లేప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కుంటూ వెళ్లారట. రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టినరోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని ఆయన కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది

# మరింత చౌకగా పెట్రోల్...




మాస్కో, సెప్టెంబర్ 4, అట్లాంటిక్ బేసిన్ నుంచి తీసే.. బ్రెంట్ చమురుతో పోలిస్తే దాదాపు 5 డాలర్లు చౌకగా రష్యా చమురు అమ్ముతోంది. దీంతో.. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోకుండా.. మనదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2019-2020 ఆర్థిక సంవత్సరంలో భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 1.7 శాతం ఉండగా.. 2024-25 సంవత్సరంలో ఏకంగా 35.1శాతానికి ఎగబాకింది. పరిమాణం పరంగా చూస్తే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ 245 మిలియన్ మెట్రిక్ టన్నుల(ఎంఎంటీ) ముడిచమురును దిగుమతి చేసుకోగా.. ఇందులో 88 ఎంఎంటీ ముడిచమురు ఒక్క రష్యా నుంచే రావడం గమనార్హం. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. జులైలో దాదాపు 32 వేల కోట్ల మేర విలువైన చమురును భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసింది. ఇంధన అవసరాల కోసం భారత్ 85 శాతం మేర దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ సహా దాదాపు 40 దేశాల నుంచి ముడిచమురును సమకూర్చుకుంటోంది. గయానా, బ్రెజిల్, కెనడా వంటి దేశాలు కొత్తగా చేరడంతో భారత్ ఇంధన భద్రత మరింత మెరుగుపడింది. రష్యా ఆయిల్ లేకున్నా భారత్ ఇతర దేశాలతో ఉన్న సంబంధాలతో తన డిమాండ్‌కు సరిపడా ముడిచమురును సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరిగితే దేశ దిగుమతుల వ్యయాలు పెరగడానికి ఆస్కారం ఉంటుంది.కానీ, ట్రంప్ సుంకాలతో.. ఈ సెప్టెంబర్ నుంచి రష్యా నుంచి మరింత చమురు దిగుమతి చేసుకోవాలని, భారత్ భావిస్తోంది. సుమారు మూడు లక్షల బ్యారెల్స్ చమురును రష్యా నుంచి అదనంగా కొనుగోలు చేయాలని భారత్ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అంతేకాక, రష్యా ఒక బ్యారెల్‌పై 2 నుంచి 3 డాలర్ల డిస్కౌంట్ కూడా ఇవ్వటంతో.. భారత్‌కు ఈ కొనుగోళ్లు మరింత లాభదాయకంగా మారనున్నాయి.

# కామారెడ్డి ఎమ్మెల్యే కాంట్రవర్సీ

నిజామాబాద్, సెప్టెంబర్ 4, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రజల్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాగా వైరల్ అవుతున్నాయి. ఒక రకంగా అవి తెలంగాణ బీజేపీని కూడా షేక్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్న టైంలో.. వరద, బురదతో నానా తిప్పలు పడుతున్న జనం సాయం అడిగితే ఎమ్మెల్యే విచక్ష లేకుండా అంతలేసి మాటలు అంటారా అంటూ చర్చ జరుగుతోంది. రేపు స్థానిక ఎన్నికల్లో దీని ప్రభావం కనీసం కామారెడ్డి నియోజకవర్గంలోనైనాసరే? పార్టీ మీద పడుతుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. వరదల్లో సర్వస్వం కోల్పోయి.. ప్రజలు కష్టాల్లో ఉంటే.. ఎమ్మెల్యే రమణారెడ్డి తీవ్ర వివాదస్పద వాఖ్యలు చేశారు. అతి విశ్వాసంతోనే ప్రజలు వరదల్లో చిక్కుకున్నారని, మీ బాత్రూంకొచ్చి కడగమంటారా అంటూ ఆయన తీవ్ర అభ్యంతరకరంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాతో పాటు ఇటు లోకల్ కాంగ్రెస్- బీఆర్ఎస్ నాయకులు సైతం ఎమ్మెల్యే వాఖ్యలను తప్పు పడుతున్నారు. కాటిపల్లి.. కామారెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంటే.. ఎమ్మెల్యేగా చేతనైతే సాయం చేయాలిగానీ? బాధలో ఉన్నావాళ్ళని చులకన చేసి ఎలా మాట్లాడుతారంటూ కౌంటర్ ఇస్తోంది బీఆర్ఎస్. ఇటు వరద బాధితులు సైతం ఎమ్మెల్యే వాఖ్యలపై షాకయ్యారట. ఎన్నికల్లో నెత్తిన పెట్టుకుని పెద్ద పెద్ద వాళ్ళని కాదని ఈయన్ని గెలిపిస్తే? ఇప్పుడిలా మేం బాధలో ఉంటే విచక్షణ లేకుండా మాట్లాడతారా అంటూ ఫైరైపోతున్నారట. సాధారణంగా? సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు కామారెడ్డి ఎమ్మెల్యే. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ సీఎం, ప్రస్తుత సీఎంను ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారాయన. అంతవరకు బాగానే ఉన్నా? తాజాగా కామారెడ్డిని కుదిపేసిన వరదల విషయమై ఆయన ఆఫ్ ద రికార్డ్‌లో చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలే కలకలం రేపుతున్నాయి. నిన్నటిదాకా ఏ సోషల్ మీడియా అయితే ఆయన్ని హీరోలా ప్రొజెక్ట్ చేసిందో? ఇప్పుడు అదే సోషల్ మీడియా? రమణారెడ్డిన ఎత్తి వరద బురదలోవేసేసింది. సర్వం కోల్పోయిన బాధితులు కడుపు కాలుతూ సాయం కోసం ఎదురు చూస్తుంటే? వాళ్ళ ఆక్రందనలు ఈయనగారికి గొంతెమ్మ కోరికల్లా కనిపిస్తున్నాయా అంటూ తెగ ట్రోల్ చేసేస్తున్నారు కామారెడ్డి గ్రూప్స్‌లో. నేను వరద బాధిత ప్రాంతాలన్నిటిలో పర్యటించానుగానీ? ఫోటోలకు ఫోజులు ఇవ్వలేదని వివరణ ఇచ్చుకుంటున్నా? దాన్నెవరూ పట్టించుకోవడం లేదు. ఈ వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్ అవుతున్నాయి. అసలు వరదలు రావడానికి కారణం జనమేనని, ఆక్రమణల వల్లే పరిస్థితి ఇంతలా దిగజారిందని అంటున్న క్రమంలోనే వివాదాస్పదంగా మాట్లాడారాయన. మీరు ఓటు వేసినందుకు నేనొచ్చి ? కడగాలంటే కుదరదనమే వివాదానికి మూల కారణం. ఆయన ఉద్దేశ్యం ఏదైనా? చెప్పాలనుకున్నదేమైనా? చెప్పిన విధానం మాత్రం దారుణంగా ఉందన్న అభిప్రాయం బలంగా ఉంది నియోజకవర్గంలో. ప్రజల్ని తప్పు బట్టేలా ఎమ్మెల్యే చేసిన వాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బీజేపీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయట. వరద బాధితులపై ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలు.. పార్టీకి తలనొప్పిగా మారాయంటున్నారు. ఆ వివాదాస్పద వాఖ్యలపై సదరు ఎమ్మెల్యే మళ్లీ స్పందిస్తారా? లైట్ తీసుకుంటారా అన్నది చూడాలి.

# దారికొస్తున్న అగ్రరాజ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4, భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా తాజాగా 50 శాతం సుంకాలు విధించింది. మొదట 25 శాతం సుంకాలు విధించిన అధ్యక్షుడు డొనాల్డ ట్రంప్ తర్వాత రష్యానుంచి భారత్ చమురు దిగుమతి చేసుకుంటుందన్న సాకుతో మరో 25 శాతం సుంకాలు విధించారు. దీంతో భారత ఎగుమతులు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. భారత్ కూడా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. అయితే భారత్‌తో అమెరికా సంబంధాలు చరిత్రలో ఎన్నో ఒడిదొడుకులను చూశాయి. ప్రజాస్వామ్య బంధం సహజంగా బలపడాల్సినప్పటికీ, అమెరికా ఆధిపత్య ధోరణి, వాణిజ్య ప్రయోజనాలు, భౌగోళిక రాజకీయ వ్యూహాలు తరచూ అడ్డుగా నిలిచాయి. 1990లలో క్రయోజెనిక్ ఇంజిన్ సాంకేతికతను రష్యా నుంచి సమకూర్చుకోవడానికి భారత్ చేసిన ప్రయత్నాలను అమెరికా అడ్డుకోవడమే ఇందుకు నిదర్శనం. తమ వాణిజ్య ప్రయోజనాలకు ముప్పు వాటిల్లుతుందని భావించిన అమెరికా, రష్యాపై ఒత్తిడి చేసి ఒప్పందాన్ని రద్దు చేయించింది. ఫలితంగా, భారత్ స్వయంశక్తితో క్రయోజెనిక్ ఇంజిన్‌ను అభివృద్ధి చేయడానికి రెండు దశాబ్దాలు శ్రమించాల్సి వచ్చింది.



2025 ఆగస్టు 30న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహం భారత్?అమెరికా సహకారానికి నిదర్శనం. ఈ ఉపగ్రహం, జీఎస్ఎల్వీ మార్క్?2 రాకెట్ ద్వారా కక్ష్యలోకి చేరింది. అయితే ఇది ఒకప్పుడు వివాదానికి కారణమైన క్రయోజెనిక్ ఇంజిన్‌తోనే సాధ్యమైంది. ఈ ఘట్టం రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారం, ఉమ్మడి లక్ష్యాలను సాధించే దిశగా ఒక అడుగును సూచిస్తుంది. అయితే, ఈ సహకారం గతంలో అమెరికా విధించిన ఆంక్షలను మరచిపోనివ్వదు. ఈ ఉపగ్రహం ఒకవైపు స్నేహానికి చిహ్నంగా నిలిచినప్పటికీ, భారత్ స్వదేశీ సామర్థ్యాన్ని గుర్తుచేస్తుంది.1998లో భారత అణుపరీక్షల తర్వాత అమెరికా విధించిన ఆంక్షలు భారత సాంకేతిక ప్రగతికి తీవ్ర సవాళ్లను తెచ్చాయి. తేజస్ యుద్ధవిమాన ప్రాజెక్టు ఈ ఆంక్షల వల్ల ఆలస్యమైంది. అమెరికా సంస్థల నుంచి భారత శాస్త్రవేత్తలను బహిష్కరించడం, సాంకేతిక సహకారాన్ని నిలిపివేయడం వంటి చర్యలు భారత్‌ను తాత్కాలికంగా కుంగదీశాయి. అయినప్పటికీ, ఈ సవాళ్లు భారత శాస్త్రవేత్తలను స్వావలంబన దిశగా నడిపించాయి. తేజస్ విమానంలో స్వదేశీ ఆవిష్కరణలతో అధునాతన సాంకేతికతను అభివృద్ధి చేయడం, క్రయోజెనిక్ ఇంజిన్‌ను సొంతంగా తయారు చేయడం వంటివి ఈ స్వయంశక్తి ఫలితాలు. ఈ అనుభవాలు భారత్‌కు ఒక కీలక పాఠాన్ని నేర్పాయిప్రస్తుతం అమెరికా విధిస్తున్న సుంకాలు మరోసారి ద్వైపాక్షిక సంబంధాలను సవాలు చేస్తున్నాయి. ఈ సుంకాలు భారత ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అయితే, చరిత్ర ఆధారంగా చూస్తే, ఈ సవాళ్లు భారత్‌కు కొత్తవి కావు. గతంలో ఆంక్షలను ఎదుర్కొన్న విధంగానే, స్వదేశీ ఆవిష్కరణలు, స్వావలంబన వ్యూహాలతో ఈ సుంకాల ప్రభావాన్ని తగ్గించవచ్చు.

# మీరు నాకెంత ఇస్తారు...

కరీంనగర్, సెప్టెంబర్ 4, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయినప్పటికీ.. పలు చోట్ల ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కరీంనగర్ ? జగిత్యాల ప్రధాన రహదారి కొంచెం వర్షం పడితే చాలు అధ్వాన్నంగా తయారువుతోంది. చాలా రోజుల నుంచి వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించినా సమస్యకు పరిష్కారం మాత్రం దొరకలేదు. తాజాగా ఓ వ్యక్తి రోడ్డు పై కూర్చొని వినూత్నంగా నిరసన తెలిపాడు. సామాజిక ఉద్యమకారుడు కోట శ్యామ్ కుమార్ తాను రోడు&థపై ప్రయాణించేటపుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోయినా అన్నింటికి ఫైన్ పే చేస్తున్నానని ఫ్లకార్డు పట్టుకుని నిరసన తెలిపాడు. రోడ్లే సరిగ్గా లేవు మరి తనకు ఎంత ఫైన్ కడుతారంటూ కరీంనగర్ ? జగిత్యాల ప్రధాన రహదారి పై గుంతల వద్ద కూర్చొని అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించాడు.. కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కొట శ్యామ్ కుమార్ తరుచూ సామాజిక సమస్యలపై వినూత్నమైన నిరసనలు తెలుపుతుంటారు. ఇటీవల కరీంనగర్ లో కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి గుంతమయం అయ్యింది. ఆ రోడ్డు పై ప్రయాణించాలంటేనే జనాలు ఎక్కడ, ఏ గుంతలో పడిపోతామని వణికిపోతున్నారు. కొట శ్యామ్ కుమార్ ఈరోజు గుంతల వద్ద కూర్చోని నేను రొడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ లేకపోయినా, సీటు బెల్ట్ ధరించకపొయినా నేను ఫైన్ కడుతున్నాను.. మరి రోడ్లు బాగాలేవు నేను ప్రయాణం చేస్తే నాకు ఎంత ఫైన్ కడుతారంటూ ఫ్లకార్డు ధరించి వినూత్నమైన నిరసన తెలిపారు.

# అభివృద్ధికి ఆమడ దూరం...

అదిలాబాద్, సెప్టెంబర్4, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంపై పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఏవైనా బాసర అభివృద్ధి విషయంలో ఒక అడుగు ముం దుకు మూడు అడుగుల వెనక్కి అనే రీతిలో వివరిస్తున్నారు.బాసర ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ పెరిగి ఆదాయ వనరులు పెరుగుతున్న అభివృద్ధి మరియు పరిపాలనపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వివరించునపై భక్తులు మండిపడుతున్నారు. తెలంగాణ వస్తే బాసర ఆలయం ఎంతో అభివృద్ధి చెంది పర్యాటక టూరిజ దేవాదాయ కేంద్రంగా ఎదుగుతుందని ఆశపడ్డ జిల్లా వాసులకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు భక్తులకు శాపంగా మారుతున్నాయిబాసర ఆలయానికి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర చత్తీస్గడ్ ఒరిస్సా కేరళ కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించుకుంటున్నారు. అయితే బాసర ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ప్రభుత్వం నిధుల విషయంలో నిర్లక్ష్యంగా వివరించడమే ఇందుకు కారణం. టిఆర్ఎస్ ప్రభుత్వం 100 కోట్లతో బాసర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పట్లో ప్రకటించిన అది కార్యరూపం దాల్చలేదు. 2023 డిసెంబర్లో రాష్ట్రంలో పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారులకు వచ్చింది.

# కవిత హడావిడేనా

హైదరాబాద్, సెప్టెంబర్ 4, కల్వకుంట్ల కవిత ఇక బయటకు వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. అయితే ఆమె భవిష్యత్ ప్రణాళిక మాత్రం కొత్త పార్టీ అన్నది మాత్రం అర్థమవుతుంది. బీఆర్ఎస్ నాయకత్వం తనపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని కవిత జీర్ణించుకోలేకపోతున్నారు. తన తండ్రి చుట్టూ దయ్యాలున్నాయని, తన తండ్రి దేవుడని అన్నప్పటికీ కేసీఆర్ కుమార్తె విషయంలో వెనక్కు తగ్గలేదు. పార్టీ కోసం కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేశారు. అసలే తనకు పార్టీలో జరుగుతున్న అన్యాయానికి రగిలిపోతున్న కవిత సస్పెన్షన్ తో మరింతగా రగిలిపోతున్నట్లే ఉంది. అందుకే కవిత పార్టీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకుంది. దీంతో పాటు పార్టీ తనకు ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి కూడా త్యజించి జనంలోకి వెళ్లేందుకు సిద్ధమయినట్లు కనిపిస్తుంది.. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ పై యుద్ధం కాకుండా, బీఆర్ఎస్ పార్టీ నేతలపైనే వార్ ప్రకటించేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా కవిత కొత్త పార్టీ ప్రకటించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు. తన తండ్రి కేసీఆర్ తనపై సస్పెన్షన్ నిర్ణయాన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్నారని ఆమెకు తెలుసు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సీబీఐ విచారణతో చికాకులో ఉన్న పెద్దాయనను కవిత మరింత చికాకు పెట్టినట్లయింది. అయితే కవిత చాలా రోజులుగా పార్టీపైన, నేతలపైన విమర్శలు చేసినా కేసీఆర్ ఓపిక పట్టారు. పెద్దగా పట్టించుకోనట్లు వదిలేశారు. అయితే కాళేశ్వరం విషయంలో కవిత చేసిన కామెంట్స్ ఆయననే ఇబ్బంది పెట్టాయి. కనీసం బంధువులని లేకుండా, పార్టీలో తనకు ముఖ్యులని తెలిసినా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలతో ఆయన ఇబ్బంది పడ్డారు. అందుకే ఆయన తన భార్యతోనూ చర్చించారు. కుమార్తె అని చూస్తూ ఊరుకుంటే రానున్న ఎన్నికలకు ముందు మరింత మంది నేతలు రెచ్చిపోయే అవకాశాలు లేకపోలేదు. అందుకే కవితను సస్పెండ్ చేసి ఆమె భవిష్యత్ లో చేసే విమర్శలకు ప్రాధాన్యత లేకుండా ప్రస్తుతానికి అయితే చేయగలిగారు. కవిత ఇప్పుడు ఏం మాట్లాడినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అయితే ఒకటి మాత్రం నిజం. ఏపీలో వైఎస్ షర్మిలను ఎవరూ పట్టించుకునే వారు లేరు. తొలినాళ్లలో ఉన్న క్రేజ్ రానురాను తగ్గిపోయింది. కవిత విషయంలోనూ అదే జరుగుతుంది. సొంత పార్టీ పెట్టినా కల్వకుంట్ల కవిత చేతులు కాల్చుకోవడం తప్ప మరొక ప్రయోజనం ఉండదన్నది వాస్తవం.



మరి కవిత తీసుకునే నిర్ణయం ఆమెకే వదిలేసిన్నా.. రాజకీయంగా ఏదో ఒకరోజు మళ్లీ కారు ఎక్కాల్సిందేనని చెప్పక తప్పదు.సెంటిమెంట్ జోడిస్తూ.. కవిత మీడియా సమావేశాన్ని పరిశీలించినప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. తనకు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ లపై ఎటువంటి వ్యతిరేకం లేదని చెప్పకనే చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ లు మంచోళ్లేనని, కానీ ఆయన పక్కన ఉండి చెడగొడుతుంది హరీశ్ రావు, సంతోష్ రావులు మాత్రమేనని అన్నారు. కేటీఆర్ ను ఓడించడానికి హరీశ్ రావు అరవై లక్ష రూపాయలు సిరిసిల్ల నియోజకవర్గానికి పంపారని తెలిపారు. అలాగే కేసీఆర్ ను ఓడించడానికి కూడా హరీశ్ రావు ప్రయత్నించారని తెలిపారు. అదే సమయంలో దుబ్బాక ఉప ఎన్నికల్లో ఓటమికి కూడా హరీశ్ రావు కారణమని ఆమె చెప్పారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా హరీశ్ రావు కారణమని కల్వకుంట్ల కవిత తెలిపారు. ఎన్ని జన్మల పుణ్యముంటే తనకు కేసీఆర్ లాంటి తండ్రి ఉంటారని కూడా సెంటిమెట్ తో కొట్టారు. హరీశ్ రావు, సంతోష్ రావులు గత కొన్నేళ్ల నుంచి తనపై కుట్రలు చేస్తూ వస్తున్నారని, వాళ్లిద్దరూ రేవంత్ రెడ్డి తో ఏకమై తనను బయటకు పంపేందుకు కూడా కుట్రలు పన్నింది వాళ్లేనని స్పష్టంగా చెప్పారు. వ్యక్తిగత లబ్ది పొందేవాళు తాము ముగ్గురం కలసి ఉండొద్దని భావించి మొదటి అడుగులో తనను పార్టీ నుంచి బయటకు పంపారని అన్నారు. తనకు తొలిసారిగా ఆరడుగుల బుల్లెట్ తాకిందని, తర్వాత రామన్నను, తర్వాత కేసీఆర్ ను కూడా తాకే అవకాశం లేకపోలేదని కవిత తెలిపారు. తాను, కేటీఆర్ లు తెలంగాణ ఉద్యమం సమయంలో తండ్రి పడుతున్న కష్టాన్ని చూసి ఆయన వెంట నడిచామన్నారు. తమ కుటుంబం విచ్ఛిన్నమైతే వారు బాగుపడతారని భావించి ఉండవచ్చు అని అన్నారు.కేసీఆర్ కు కూడా కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఒక్కసారి చూసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవడానికి కుట్రలో భాగంగానే తనపై ఈ నిర్ణయం తీసుకునేలా కేసీఆర్ పై వత్తిడి తెచ్చారన్నారు. కవిత మీడియా సమావేశం చూసిన వారికి ఎవరికైనా.. తండ్రి కేసీఆర్ ను దూరం చేయాలని భావించడం లేదు. అలాగే సోదరుడు కేటీఆర్ కు, తనకు ఏ మాత్రం విభేదాలు లేవని కూడా ఆమె నేరుగానే చెప్పారు. తన కుటుంబం బాగుండాలని కోరుకుంటున్నానని చెబుతూ పార్టీలో అగ్రనేతలైన కేసీఆర్, కేటీఆర్ లను ఆకట్టుకునే ప్రయత్నం కవిత మీడియా సమావేశంలో కనపడిందని చెప్పాలి. హరీశ్ రావు, సంతోష్ రావు లను మాత్రమే ఆమె లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు.

# ఒంగోలు జనసేనలో కుంపట్లు

ఒంగోలు, సెప్టెంబర్ 4, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ? ఒడా ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ నియమితులయ్యారు. పదవీ స్వీకార కార్యక్రమాన్ని కూడా మాంఛి? అట్టహాసంగా నిర్వహించారు. పార్టీకి చెందిన కీలక నేతలు, టీడీపీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలంతా అటెండయ్యారు. అయితే ఏంటంట? అదంతా రొటీనే కదా? ఇప్పుడు కొత్తగా చెప్పొచ్చేది ఏంటంటారా? జస్ట్ వెయిట్. అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఒడా ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంతా హాజరయ్యారుగానీ? అదే?. జనసేనలో ఉన్న కీలక నాయకుడు, ఒంగోలు నియోజకవర్గానికే చెందిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి కనీసం కాకితో కూడా కబురు పెట్టలేదన్న వ్యవహారం పొలిటికల్‌గా కలకలం రేపుతోంది. అంతేకాక రియాజ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పెట్టిన ఫ్లెక్సీల్లో కూడా ఎక్కడా బాలినేని ఫోటో కనీసం చిన్నదిగా కూడా వేయకపోవడం చర్చనీయాంశం అయ్యింది. దీని మీద బాలినేని వర్గం తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతోందట. వైఎస్ కుటుంబ బంధువైన బాలినేని.. 2019 జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. రెండున్నరేళ్ల తర్వాత పునర్వ్యవస్థీకరణలో బాలినేనిని తప్పించారు జగన్. గత ఎన్నికల్లో ఒంగోలు నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయారాయన. అటు నియోజకవర్గంలో పుష్కర కాలంగా బాలినేని, టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ మధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది.నాలుగుసార్లు ఇద్దరూ ముఖాముఖి తలపడగా చెరో రెండుసార్లు గెలిచారు. అయితే? 2024 ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో వైసీపీని వదిలి జనసేనలో చేరారు బాలినేని శ్రీనివాసరెడ్డి. ఒకే కూటమిలో ఉన్నా? బాలినేని, దామచర్ల మధ్య వైరం ఏ మాత్రం తగ్గలేదు. మాజీమంత్రి జనసేనలో చేరే సందర్భంలో కూడా తీవ్రంగా వ్యతిరేకించారు సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల. ఆ టైంలో ఫ్లెక్సీల చించివేతలు కూడా జరిగాయి. కూటమి అన్నాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరని స్వయంగా పవన్ కళ్యాణ్ ఇదే జిల్లాలో చెప్పాక కూడా మాజీ మంత్రి అనుచరులు పెట్టిన హరిహరవీరమల్లు సినిమా ఫ్లెక్సీలను తొలగించటం హాట్ టాపిక్ అయింది. ఈ పరిణామ క్రమంలో తాజాగా ఒడా ఛైర్మన్ పదవీ ప్రమాణ కార్యక్రమం గ్యాప్‌ను మరింత పెంచిందని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. అధికారిక కార్యక్రమం, పైగా సొంత పార్టీ నాయకుడు ఛార్జ్ తీసుకుంటున్న సందర్భం.అయినా సరే? మాజీ మంత్రికి ఆహ్వానం పంపకపోవడం గురించి గట్టిగానే మాట్లాడుకుంటున్నారు ఒంగోలు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఇన్నాళ్ళు టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టుగా ఉన్న వార్? ఇప్పుడు జనసేన వర్సెస్ జనసేనగా మారిపోయిందని అంటున్నారు. ఒకటి ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేతో కలిసుండే జనసేన గ్రూప్‌కాగా? రెండోది బాలినేని శ్రీనివాసరెడ్డి గ్రూప్‌గా విడిపోయినట్టు కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల కృషివల్లే తనకు ఒడా ఛైర్మన్ పదవి వచ్చిందని భావిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆహ్వానాలను కూడా ఆయన చెప్పినట్టే పంపారట. అందుకే సొంత పార్టీ నేత అయినా? బాలినేనికి కనీస పిలుపులు లేకపోగా?ఫ్లెక్సీల్లో ఎక్కడా ఆయన ఫోటో సైతం కనిపించలేదంటున్నారు. అలాగే బాలినేనితో కలివిడిగా ఉంటున్న జనసేన ఏకైక కార్పొరేటర్ ములగా రమేష్, ఆ పార్టీ మహిళా నేత రాయపాటి అరుణకు కూడా ఆహ్వానాలు వెళ్లలేదట. ఒంగోలులో భారీ కార్యక్రమాన్ని నిర్వహించినా? జనసేనలో ఓ వర్గం అంటూ తమను పక్కన పెట్టడంపై వాళ్ళు కూడా గట్టిగానే ఫైర్ అవుతున్నట్టు తెలిసింది.మరోవైపు అదేసభలో మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ బాలినేనిని మరోసారి టార్గెట్ చేసి మాట్లాడటం కూడా వివాదాస్పదం అవుతోంది. ఎన్నికల తర్వాత జనసేనలోకి వచ్చిన వారికి అంత ప్రాధాన్యత ఇవ్వల్సిన అవసరం లేదన్నట్లుగా మాట్లాడారు దామచర్ల. వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులు కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాట్లాడటంపై కూడా చర్చించుకుంటున్నారట ఒంగోలులో. ఈ క్రమంలో? ఒంగోలు పరిణామాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారట జనసేన నేతలు. ఇది పార్టీలో కూడా వర్గపోరుకు దారి తీస్తుందని, తీవ్రంగా డ్యామేజ్ జరుగుతుందని భావిస్తోంది ఒంగోలు జనసేనలోని ఓ వర్గం. అటు బాలినేని కూడా సెప్టెంబర్ మొదటి వారంలో పవన్ కళ్యాణ్ తో పాటు సీఎం చంద్రబాబును కూడా కలిసే అవకాశం ఉ ఒదంటున్నారట. మొత్తంగా దీన్ని చూస్తుంటే ఒంగోలు కూటమిలో రచ్చ రంబోలా అయ్యేట్టే ఉందంటున్నారు పరిశీలకులు.

# రెచ్చిపోతున్న సింహపురి గ్యాంగ్ లు

నెల్లూరు, సెప్టెంబర్ 4, నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతంగా ఉండేది. పచ్చని పొలాలు.. పెన్నా నీటితో పండే ధాన్యపు సిరులతో కళకళలాడేది. అలాంటి నెల్లూరు ఇటీవల కాలంలో రౌడీషీటర్లకు నిలయంగా మారింది. నెల్లూరు కంటే పొరుగున ఉన్న ఒంగోలులో రౌడీషీటర్లు 1980వ దశకంలో ఎక్కువగా ఉండేవారు. సుపారీ గ్యాంగ్ లు కూడా ఒంగోలులో ఎక్కువగా ఉండేవి. హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా ఒంగోలు ప్రాంతంలోనే జరిగేవి. కానీ మారుతున్న కాలక్రమంలో ఇప్పుడు ఆ జబ్బు ఒంగోలు నుంచి పక్కనే ఉన్న నెల్లూరుకు అంటుకున్నట్లే కనిపిస్తుంది. నెల్లూరులో రౌడీషీటర్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనూ సుపారీ గ్యాంగ్ లుగా నెల్లూరోళ్లనే ఎంచుకుంటున్నారు. ఒంగోలు కొద్దిగా శాంతి భద్రతల విషయంలో సరైన దారిలో పయనిస్తుండగా నెల్లూరు మాత్రం గాడి తప్పిందన్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నైకి సమీపంలో ఉన్న నెల్లూరులో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడే వారు ఎక్కువ. అలాగే బంగారు వ్యాపారులు కూడా అధికమే. అనేక మంది కళాకారులకు కూడా నాడు నెల్లూరు నిలయంగా ఉండేది. దివంగత ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అక్కడ జన్మించి తన పాటలతో దేశాన్ని ఉర్రూతలూగించారు. ఇక సినిమా నటులకు కూడా నెల్లూరులో కొరతలేదు. చెన్నై పక్కనే ఉండటంతో ఉపాధి కోసం కూడా యువత ఎక్కువగా అక్కడకు వెళ్లి కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే వారు. కానీ నెల్లూరులో నేడు రౌడీ గ్యాంగ్ లు పెరిగిపోయాయి. రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ రౌడీషీటర్లు చెలరేగిపోతున్నారంటున్నారు. ఇటీవల నెల్లూరు సుపారీ గ్యాంగ్ ఒంగోలులో తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి హత్యలోనూ నెల్లూరు గ్యాంగ్ ప్రమేయం ఉందని అందరికీ తెలిసిందే. అలాగే మలక్ పేట్ లో జరిగిన చందు రాథోడ్ హత్య కేసులో కూడా నెల్లూరోళ్ల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానించారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ హత్యలు జరిగినా నెల్లూరు రౌడీ షీటర్ల ప్రమేయం ఉండటం కొంత ఆందోళన కలిగిస్తుంది. అక్కడ శాంతిభద్రతల వైఫల్యంతో పాటు రాజకీయ నాయకుల వైఖరి గతంలో కంటే మార్పు కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్, అరుణల వ్యవహారం కూడా నెల్లూరులో కలకలం రేపింది. ఈ ఇద్దరి వెనక రాజకీయ నేతలు, పోలీసు అధికారుల ప్రమేయం ఉందన్న విషయమూ గుర్తించారు. శ్రీకాంత్ పెరోల్ విషయమూ వివాదంగా మారిన నేపథ్యంలో తాజాగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని హతమారిస్తే డబ్బులే డబ్బులంటూ రౌడీషీటర్లు మాట్లాడుకున్న వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియోలో శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ తో పాటు మరికొందరు అనుచరులున్నారు. దీంతో నెల్లూరు రౌడీషీటర్లకు అడ్డాగా మారిందని పోలీసు రికార్డుల్లోకి కూడా ఎక్కింది. అయితే రౌడీషీటర్లు, రౌడీ మూకలు, సుపారీ గ్యాంగ్ లు పేట్రేగిపోవడానికి ప్రధాన కారణం పోలీసుల వైఫల్యమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# హమ్మయ్య..కొంత ఉపశమనం...

కడప సెప్టెంబర్ 4,వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ కి చేరుకుని ఘన నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సబ్యులు, వైసీపీ నేతల నివాళి ప్రతి ఏడాదీ జరిగేదే అయినా ఈసారి మాత్రం కాస్త ప్రత్యేకం. వైఎస్ఆర్ కుటుంబం ముక్కలు చెక్కలైపోయిందనే వార్తల నేపథ్యంలో.. ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు విజయమ్మ. కొడుకు జగన్ ని, కోడలు భారతిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నారు. తమ మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవనే సంకేతాలిచ్చారు. వైఎస్ఆర్ కుటుంబంలో జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు మొదలై ఇద్దరూ వేరుపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజకీయ వైరుధ్యం కూడా మొదలైంది. వైఎస్ వివేకా మరణంతో మరింత గ్యాప్ పెరిగింది. ఇక విజయమ్మ ఈ ఎపిసోడ్ లో కుమార్తె షర్మిలకే మద్దతివ్వడం, ఓ దశలో కంపెనీల్లో వాటాల విషయంలో జగన్ తో విభేదించడం, కోర్టుకెక్కడంతో వైఎస్ఆర్ కుటుంబం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. రాజకీయ ప్రత్యర్థులకు అనుకోని అస్త్రాలను చేతికందించింది. ఇటీవల కాలంలో వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబ సభ్యులంతా ఇడుపులపాయకు చేరుకున్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉండేది పరిస్థితి. ఆమధ్య విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా, మదర్స్ డే సందర్భంగా జగన్ సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు చెప్పకపోవడం మరింత సంచలనంగా మారింది. అన్న-చెల్లి మధ్యే కాదు.. తల్లి-కొడుకు మధ్య కూడా మాటల్లేవనే ప్రచారం మొదలైంది. తల్లిని, చెల్లిని తన్ని తరిమేసిన జగన్ అంటూ ప్రత్యర్థి వర్గం తీవ్ర విమర్శలు చేస్తున్నా కవర్ చేసుకోలేని పరిస్థితి వైఎస్ కుటుంబానిది. సడన్ గా ఏమైంది..? గొడవలు మొదలయ్యాక ఇటీవల వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబమంతా ఒకేసారి కలసిన దాఖలాలు లేవు. ఒకవేళ కలసినా ఎవరికి వారే అన్నట్టుగా ఉండేవారు. కానీ ఈసారి సడన్ గా విజయమ్మ చొరవ తీసుకుని జగన్ తోపాటు భారతిని కూడా దగ్గరకు తీసుకోవడం ఆసక్తిగా మారింది. అసలు అత్తా కోడళ్లకు గొడవలు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో వారిద్దరూ అన్యోన్యంగా ఉండటం వైసీపీలో సంతోషాన్ని నింపిందని చెప్పాలి. ఇక సాక్షి మీడియా కూడా ఈ ఫొటోల్ని హైలైట్ చేస్తూ వార్తలిస్తోంది. సోషల్ మీడియాలో సంబరం.. విజయమ్మ-జగన్ కలసిపోయారని, వైఎస్ఆర్ ఫ్యామిలీలో విభేదాలు సమసిపోయాయని సోషల్ మీడియాలో జగన్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే షర్మిలతో ఆస్తి తగాదాలు తేలే వరకు ఈ వ్యవహారం నివురుగప్పిన నిప్పులా ఉంటుందనే చెప్పాలి. షర్మిల-జగన్ కలిస్తే అది సంచలనం కానీ, తల్లీ కొడుకులు కలవడంలో వింతేముంది అని ప్రత్యర్థులు కామెంట్లు చేస్తున్నారు. ఈ కామెంట్ల సంగతి ఎలా ఉన్నా.. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైసీపీకి విజయమ్మ పెద్ద ఊరటనిచ్చారనే చెప్పాలి.

# ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్డీవో

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదేశాలపై ఆర్డీఓ కె.మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరుపై అటెండెన్స్ రిజిస్టర్ ను ఆర్డీఓ తనిఖీ చేశారు. ఆర్డీఓ తనిఖీలో నలుగురు వైద్యులు, మెడికల్ సూపరింటెండెంట్ విధులకు డుమ్మా కొట్టినట్లు తేలింది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విధులకు వైద్యులు సక్రమంగా హాజరు కావడం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు రావడంతో తనిఖీ చేయమని ఆర్డీఓ కు ఆదేశాలు ఇచ్చారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై కూడా ఆర్డీఓ ఆరా తీశారు. రోగులను చులకనగా చూస్తున్నారని వైద్యులు డ్యూటీకి రావడం లేదని ఒక రోగి బంధువు ఆర్డీఓ కు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి తనిఖీ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన విషయాలను జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇచ్చినట్లు మాధవి తెలిపారు.

# ఛేనేతల కోసం కార్యక్రమం....

గుంటూరు, సెప్టెంబర్ 4, ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులనుఆఫ్ లైన్,ఆన్ లైన్‌లోనూఅందుబాటులోకి తెస్తున్నట్లుమంత్రిసవిత వివరించారు.చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. అలాగే పవర్ లూమ్స్ యజమానులకు కూడా నెలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటుగా థ్రిఫ్ట్ ఫండ్‌కు నిధులు కేటాయింపు ద్వారా చేనేతలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత వస్త్రాలకు జీఎస్టీ భారం కూడా భరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతో పాటుగా.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.త్వరలోనే చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. ఓవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో భాగంగా.. ఏపీలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆప్కో ద్వారా ఇంటి వద్దకే చేనేత వస్త్రాలు అందించే సదుపాయం తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. ఇందులో భాగంగా ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించినట్లు వెల్లడించారు.పోచంపల్లి, మంగళగిరి, ధర్మవరం పట్టు చీరలతో పాటుగా ఆప్కో ద్వారా రెడీమేడ్ దుస్తులు కూడా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టినట్లు మంత్రి సవిత వెల్లడించారు. పిల్లలు, మహిళలు, యువత, అన్ని వర్గాలను ఆకర్షించేలా.. ఆప్కో ద్వారా చేనేత, రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందన్న మంత్రి సవిత.. నేత కార్మికులకు సంవత్సరం పొడుగునా ఉపాధి, పని ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# తిరుమలకు సీప్లేన్...

తిరుమల, సెప్టెంబర్ 4, ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా కీలక చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఈ క్రమంలోనే సీప్లేన్ సర్వీసులు ప్రారంభించే ఆలోచన చేస్తోంది. ఇప్పటికే విజయవాడ శ్రీశైలం మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అమరావతి, గండికోట, తిరుపతిలో ప్రారంభించేందుకు చర్యలు మొదలయ్యాయి. తిరుపతి కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమమే సీప్లేన్ సర్వీసులు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి శ్రీశైలం రిజర్వాయర్ వరకూ సీప్లేన్ ట్రయల్ రన్ ఇప్పటికే నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం కావటం మరిన్ని ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తర్వాతి దశలో అమరావతి, తిరుపతి, గండికోట ప్రాంతాలలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ఎయిర్ కనెక్టివిటీ పెంచేందుకు ఏపీ ప్రభుత్వం ఎనిమిది ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించింది. అందులో అమరావతి, తిరుపతి, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, శ్రీశైలం, రుషికొండ ప్రాంతాలు ఉన్నాయి.అయితే ఈ ఎనిమిదిలో తొలివిడతగా అమరావతి, తిరుపతి, గండికోటలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని ఏపీ పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అమరావతి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్, గండికోట రిజర్వాయర్ వద్ద వాటర్ ఏరోడ్రోమ్స్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తిరుపతి కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీస్ ఏర్పాటుపై కీలక అప్ డేట్ వచ్చింది. తిరుపతికి 15 కిలోమీటర్ల దూరంలో ఉండే కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్‌ను ఫీడ్ బ్యాక్ హైవేస్ అనే సంస్థ రూపొందిస్తోంది. అక్టోబర్ నాటికి డీపీఆర్ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. మార్చి 2026 నాటికి ఏరోడ్రోమ్ ఏర్పాటు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఉడాన్ రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఏపీలోని 32 రూట్లను గుర్తించారు. అందులో తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ కూడా ఉంది. సాంకేతిక అంశాల పరిశీలన అనంతరం కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయించారు. రేణిగుంట ఎయిర్ పోర్టు సహకారంతో దీనిని నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు గతేడాది విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీప్లేన్ సర్వీస్ ట్రయల్ నిర్వహించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి వెళ్లి మల్లన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరిగి శ్రీశైలం నుంచి విజయవాడకు చేరుకున్నారు. అయితే ఈ మార్గంలో పూర్తిస్థాయిలో సీప్లేన్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

# ఎన్నికలకు రెడీ అవుతున్న ఏపీ సర్కార్

విజయవాడ, సెప్టెంబర్ 4, ఏపీలో మరో ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి ముందే ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయితీ రాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు రాశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించాలని ఆ లేఖలో కోరారు. ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ తో ముగియనుంది. మార్చిలో మున్సిపాలిటీలకు సంబంధించి పాలకవర్గాల పదవి కాలం ముగియనుంది. అయితే ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 లో ఉంది. అందుకే జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ భావిస్తోంది.తక్షణం ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభిస్తే.. జనవరి నాటికి నిర్వహణ సాధ్యమవుతుందని ఎన్నికల కమిషన్భావిస్తోంది. అక్టోబర్ 15లోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15లోగా ఎన్నికల అధికారుల నియామకాన్ని చేపట్టాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలి. డిసెంబర్ 15 లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్, అదే నెలలో ఫలితాలు ప్రకటించేలా చేయాలన్నది ఎన్నికల కమిషన్ ప్రణాళిక.మరోవైపు జూలైలో ఎంపీటీసీ/ జడ్పీటిసి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులు ఉన్నారు. అయితే అభివృద్ధి పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల విషయంలో పంచాయతీల్లో ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని పంచాయతీల్లో పనులకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు కావడంతో అడ్డుపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీలైనంత త్వరగా కొత్త పాలకవర్గాలను తెచ్చి.. అభివృద్ధి పనులను పరుగులెత్తించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# పాఠాలు చెప్పాల్సిన పండితుడు?.

## పీకలదాకా తాగొచ్చాడు..ఇంకేముంది!..

కొమురం,పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పంతులు.. పట్టపగలే పీకల దాకా తాగి పడిపోయాడు. చదువు చెప్పేవారు లేక పిల్లలంతా బిక్క మొహం వేశారు. ఈ ఘటన కొమురం భీమ్ జిల్లాలో చోటు చేసుకుంది.జైనూర్ మండలం సుకుద్పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ గీఆ పనిచేస్తున్న విలాస్ మద్యం సేవించి విధులకు హాజరయ్యాడు. తరగతి గదిలోకి వచ్చి పిల్లలకు చదువు చెప్పకుండా టేబుల్ దగ్గర పడిపోయాడు. ఇదంతా గమనించిన గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు.దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల నివేదికతో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎస్జీటీ విలాస్ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

# నారాయణపూర్ గ్రామంలో రైతు అవగాహన సదస్సు

చొప్పదండి , కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో మునరా ఆగ్రో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ ప్రతినిధి, కరీంనగర్ డెవలప్మెంట్ ఆఫీసర్ అఖిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు ఉపయోగకరమైన విషయాలను అవగాహన పరిచారు.అనంతరం డి. ఓ. అఖిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత యూరియా కొరత పరిస్థితుల్లో మునరా ఎంటెక్ రైతులకు సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు.పంటలకు సమయానుకూలంగా పోషకాలు అందించడంలో ఈ ఉత్పత్తి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. పంటల అభివృద్ధికి పోషకాలు ప్రాముఖ్యమని పోషకాలు భూమిలో సమృద్ధిగా ఉన్నప్పుడే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ రైతు సదస్సులో అధికారులు చెప్పిన సలహాలు,సూచనలు విన్న రైతులు ఈ సదస్సులో చురుకుగా పాల్గొని అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ రైతు అవగాహన సదస్సు వల్ల పంటలపై కొత్త విషయాలు తెలుసుకున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సదస్సు ను నిర్వహించిన నిర్వాహకులను,పంటలపై అవగాహన కల్పించిన అధికారులను రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సహాయకులుగా గంగాధర జూనియర్ ఆగ్రోనామిస్ట్ మధుకర్ రెడ్డి, మరియు లింగయ్య ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మాచెర్ల భాస్కర్ గౌడ్, పలువురు సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ప్లేట్‌లెట్స్, బ్లడ్ లెవెల్స్ తగ్గుతున్నాయా? ఇవి ట్రై చేయండి



హీమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్త కణాలలో ఉండే ఒక కీలకమైన ప్రొటీన్. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. శరీరంలో హీమోగ్లోబిన్ తక్కువగా ఉంటే రక్తహీనత (అనీమియా) వచ్చే అవకాశం ఉంది. దీని ముఖ్య విధి ఊపిరితిత్తుల నుండి శరీరంలోని ప్రతి కణం, అవయవానికి ఆక్సిజన్‌ను చేరవేయడం, తద్వారా అవి శక్తిని ఉత్పత్తి చేసి సరిగ్గా పనిచేస్తాయి. శరీరంలో హీమోగ్లోబిన్ స్థాయి సరైన విధంగా ఉండటం చాలా ముఖ్యం. ఇది వ్యర్థ పదార్థమైన కార్బన్ డయాక్సైడ్‌ను తిరిగి ఊపిరితిత్తులకు చేరవేయడానికి సహాయపడుతుంది. అలసట, బలహీనత, తల తిరగడం వంటివి నివారించడానికి సరైన హీమోగ్లోబిన్ స్థాయిలు అవశ్యకం.అద్భుతం జరిగిపోయింది!" ఆరోగ్యకరమైన మగవారిలో హీమోగ్లోబిన్ స్థాయి డెసిలీటర్‌కు 13.0 నుండి 18.0 గ్రాములు ఉండాలి. మహిళలలో 12.0 నుండి 16.0 గ్రాములు ఉండాలి. హీమోగ్లోబిన్ స్థాయిలను సహజంగా పెంచడానికి సహాయపడే అయిదు శాకాహర ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బీట్‌రూట్: బీట్‌రూట్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందని, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని చెబుతారు. ఒక అధ్యయనం ప్రకారం, 3 వారాల పాటు రోజుకు రెండుసార్లు బీట్‌రూట్ రసం తాగిన తర్వాత హీమోగ్లోబిన్ స్థాయిలలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఇతర హెమటోలాజికల్ పారామీటర్లు కూడా మెరుగుపడినట్లు గుర్తించారు. బీట్‌రూట్ రసం రక్తహీనతకు చికిత్స చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. దుష్ప్రభావాలు లేకుండా హీమోగ్లోబిన్‌ను పెంచుతుంది. జ్యూస్, షేక్, స్మూతీ, సలాడ్ లేదా సూప్ రూపంలో తీసుకోవచ్చు. చిప్స్ లేదా ఫ్రైస్, డిప్స్‌గా కూడా ఉపయోగించవచ్చు. పప్పుధాన్యాలు: కందిపప్పు, శనగలు, బీన్స్ వంటి పప్పుధాన్యాలు ఇనుము, ప్రొటీన్, ఫోలేట్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి హీమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరచడానికి చాలా మంచివి. 2023లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం, పప్పుధాన్యాలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ నిల్వలు పెరిగి, హీమోగ్లోబిన్ స్థాయిలు అధికమయ్యాయి. ఇవి ఐరన్, బయోయాక్టివ్ సమ్మేళనాలతో సమృద్ధిగా ఉండి, హీమోగ్లోబిన్, ఇనుము స్థితిని మెరుగుపరుస్తాయి. వీటితో కూరలు లేదా కబాబ్‌లు తయారు చేసుకుని తినవచ్చు.' దానిమ్మ: దానిమ్మలో విటమిన్ సి, ఇనుము, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి హీమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. ఆరోగ్యవంతులు రోజుకు 500 మి.లీ దానిమ్మ రసం 14 రోజుల పాటు తాగడం వల్ల ఎర్ర రక్త కణాల సంఖ్య, హీమోగ్లోబిన్ గాఢత, హెమటోక్రిట్ స్థాయిలలో గణనీయమైన పెరుగుదల ఉంటుందని ఒక అధ్యయనంలో పేర్కొన్నారు. దానిమ్మను పండుగా లేదా రసం రూపంలో తీసుకోవచ్చు. డ్రై ఫ్రూట్స్: బాదం, గుమ్మడికాయ గింజలు, నువ్వులు వంటి గింజలు ఇనుము, రాగి, హీమోగ్లోబిన్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. ఒక సమగ్ర అధ్యయనం ప్రకారం, ఇవి ఇనుముతో నిండి ఉంటాయి. 100 గ్రాముల పిస్తాలో 3.9 మి.గ్రా ఇనుము ఉండగా, జీడిపప్పులో 6.7 మి.గ్రా ఇనుము ఉంటుంది. బాదంపప్పులో 100 గ్రాములకు సుమారు 5.4 మి.గ్రా ఇనుము ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల హీమోగ్లోబిన్ స్థాయిలు సహజంగా మెరుగుపడతాయి. వీటిని వేయించి లేదా రాత్రిపూట నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. ఎర్ర తోటకూర: ఎర్ర తోటకూర ఇనుము, ఫోలేట్, విటమిన్ సితో సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఎర్ర తోటకూర రసం తాగడం వల్ల హీమోగ్లోబిన్ స్థాయిలలో గణనీయమైన పెరుగుదల ఉంటుంది. తేలికపాటి రక్తహీనత ఉన్న గర్భిణులలో హీమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరచడంలో ఇది ఐరన్ సప్లిమెంట్లకు ప్రభావవంతమైన ప్రత్యామ్నాయంగా లేదా అనుబంధంగా పనిచేస్తుంది. దీనిని కూరల్లో లేదా పరాటాల పిండిలో కలపవచ్చు. సాల్టెడ్ వాటర్‌లో బ్లంచ్ చేసిన తర్వాత సలాడ్‌లలో కూడా తినవచ్చు.

# మొలకెత్తిన మెంతులు.. ఆ వ్యాధికి దివ్య ఔషధం..!



ప్రతి కిచెన్ లో మెంతులు తప్పనిసరిగా ఉంటాయి. మెంతులకు వంటకాల్లో రుచితో పాటు అనేక ఔషధ గుణాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మెంతుల్లో రాగి, ఫోలిక్ యాసిడ్, పొటాషియం, ఐరన్, కాల్షియం, రైబోఫ్లావిన్, మాంగనీసుతోపాటు.. విటమిన్లు ఎ, బి6, సీ, కే ఇలాంటి పోషకాలెన్నో మెండుగా ఉంటాయని చెబుతున్నారు. అలాగే మొలకెత్తిన మెంతులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మధుమేహాన్ని నియంత్రిస్తాయి. బరువు తగ్గించడంలో సహాయపడతాయి. జుట్టు, చర్మ ఆరోగ్యానికి కూడా మెంతులు మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వీటిని ఉదయం ఖాళీ కడుపుతో తినడం, సలాడ్స్, సూప్స్, స్నాక్స్ వంటి వాటిలో ఉపయోగించడం ప్రయోజనకరమని నిపుణులు సూచిస్తున్నారు. మెంతుల వల్ల కలిగే లాభాలను ఇలా వివరిస్తున్నారు. మెంతులు బ్లడ్ షుగర్ రెగ్యులేషన్ లో కీలకంగా ఉంటాయని చెబుతున్నారు. మొలకెత్తిన మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో చాలా బాగా సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మధుమేహం ఉన్న వారు మెంతులు తీసుకుంటే.. ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. నీటిలో కరిగే పీచు ఇందులో దండిగా ఉంటుంది. అది పిండి పదార్థాలను గ్రహించుకోవడాన్ని నెమ్మదింపజేస్తుందని ఫలితంగా గ్లూకోజు మోతాదులు అదుపులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే మెనోపాజ్ వచ్చిన మహిళలు మెంతులను కచ్చితంగా తినాలని వైద్యులు చెబుతున్నారు. మొలకెత్తిన గింజల రూపంలో మెంతులను తినడం వల్ల హార్మోన్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. అంతేకాక ఆస్ట్రేలియాలో ఇటీవల నిర్వహించిన ఓ అధ్యయనంలో మెంతి రసం తాగడం వల్ల పురుషులలో టెస్టోస్టిరాన్ స్థాయిలు పెరుగుతాయని తేలింది. మెంతి గింజల పానీయాన్ని 6 వారాల పాటు నిరంతరాయంగా తాగడం వల్ల సెక్స్ డ్రైవ్, లైంగిక పనితీరు పెరుగుతుందని అధ్యయనంలో కనుగొన్నారు నిపుణుల బరువు తగ్గడానికీ మొలకెత్తిన మెంతులు ఉపయోగపడతాయని వైద్యులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది బరువు తగ్గడానికి చాలా బాగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే మెంతులను తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ స్థాయిలు మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# అశ్వగంధ టీ తో రెట్టింపు శక్తి, ఈ సమస్యలు దూరం..!!



అశ్వగంధ. ఆయుర్వేదంలో ఒక శక్తివంతమైన మూలిక. దీనికి ఎంతో చరిత్ర ఉంది. అశ్వగంధలో ఎన్నో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయి. అనేక వ్యాధులకు ఔధషంగా పనిచేస్తుంది. దీన్ని ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అశ్వగంధను రోజూ ఉపయోగిస్తే అనేక రోగాలు తగ్గిపోతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అశ్వగంధ మనకు ఆయుర్వేద షాపుల్లో పొడి లేదా ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. టీ, కాఫీలకు బదులుగా అశ్వగంధ టీ ని ఉదయం లేదా సాయంత్రం ఒక కప్పు తీసుకుంటే అనేక ప్రయోజనాలు అందుతాయి. అశ్వగంధ మనకు ఆయుర్వేద షాపుల్లో పొడి లేదా ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. ట్యాబ్లెట్లను డాక్టర్ సూచన మేరకు వాడుకోవాలి. ఇక పొడిని చాలా మంది ఉపయోగిస్తారు. దీన్ని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అశ్వగంధ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఇందులో ఉండే అడాప్టొజెనిక్ గుణాలు మన శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి. కార్టిసాల్ అనేది ఒత్తిడిని కలగజేసే హార్మోన్. కనుక అశ్వగంధ టీని తాగితే కార్టిసాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో ఒత్తిడి మాయమవుతుంది. మానసిక ఆందోళన తగ్గుతుంది. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. అశ్వగంధ టీని రాత్రి పూట సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్ర చక్కగా పడుతుంది. అశ్వగంధలో ఇమ్యునో మాడ్యులేటింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. తెల్ల రక్త కణాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. ఏకాగ్రతను మెరుగు పరుస్తుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధలో విథనోలైడ్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ టీని తాగుతుంటే శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. అశ్వగంధ మొక్క వేర్లు లభిస్తే వాటిని తెచ్చి ఎండబెట్టి వాటితో మీరు కూడా పొడి తయారు చేసుకుని నిల్వ చేసుకోవచ్చు. ఈ పొడిని నీటిలో వేసి మరిగించి తరువాత వడకట్టి ఆ నీళ్లు గోరువెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. లేదా నేరుగా అయినా తాగవచ్చు. ఇలా అశ్వగంధ టీని సేవిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చుని నిపుణులు చెబుతున్నారు.

# రోజూ వ్యాయామం చేయలేకపోతున్నారా? అయితే ఇలా ట్రై చెయ్యండి!

ప్రతిరోజు వ్యాయామం చేయడం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే చాలామంది వ్యాయామం చేయాలని భావించినప్పటికీ శరీరం సహకరించడం లేదని, లేదా కుదరడం లేదని రకరకాల సాకులతో వ్యాయామం చేయకుండా బద్ధకిస్తారు. అలా రోజు వ్యాయామం చేయలేకపోతున్న వారు ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఏం చేయాలి? ఏ విధంగా వారు వారి జీవన విధానాన్ని మార్చుకోవాలి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వ్యాయామం ఇలా మొదలు పెట్టాలి రోజు వ్యాయామం చేయడం ప్రారంభించిన మొదట్లో కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది.



కొంతమంది మొదట్లో చాలా ఎక్కువగా వ్యాయామం చేయడం వల్ల, తర్వాత రోజుల్లో దానిని కంటిన్యూ చేయలేరు. కనుక ఎవరైనా వ్యాయామం ప్రారంభించాలి అనుకుంటే కొద్దికొద్దిగా దానిని పెంచుకుంటూ పోవాలి కాని, మొదట్లోనే ఎక్కువ చేయకూడదు. శరీరం అలవాటు పడటానికి వ్యాయామాన్ని చిన్నగా ప్రారంభించాలి. వ్యాయామం చెయ్యలేకుంటే వీటిని కూడా చెయ్యొచ్చు మొదట్లో 20 నిమిషాల నుండి 30 నిమిషాల వరకు నడకతో ప్రారంభించి నెమ్మదిగా సమయాన్ని పెంచుకోవాలి. ఇక చాలామంది వ్యాయామం చేయాలంటే అదో పెద్ద పని లాగా బద్ధకిస్తూ ఉంటారు. అటువంటి వారు మీకు ఇష్టమైన శారీరక శ్రమ కలిగే పనిని చెయ్యవచ్చు. డాన్స్ ఇష్టం ఉన్నవాళ్లు ఓ గంట పాటు ప్రతిరోజు డాన్స్ చేయవచ్చు. సైక్లింగ్, స్విమ్మింగ్ చేయడం ఇష్టం ఉంటే సైక్లింగ్, స్విమ్మింగ్ కూడా వ్యాయామం కిందికే వస్తాయి. వారమంతా కుదరకుంటే వారాంతంలో కనుక మీకు ఇష్టమైన వాటిని ఎంచుకొని వాటితోటి కూడా వ్యాయామం చేయవచ్చు. ఇక ప్రతిరోజు వ్యాయామం చేయడానికి కుదరని వాళ్ళు వారాంతాల్లో సమయం కేటాయించి వ్యాయామం చేయవచ్చు. కచ్చితంగా ప్రతి వారాంతం వ్యాయామం చేయడాన్ని పనిగా పెట్టుకుని కష్టపడితే మంచి రిజల్ట్ ఉంటుంది. కష్టంగా భావించకుండా, ఇష్టంతో చేస్తే గుడ్ రిజల్ట్స్ ప్రస్తుత సమాజంలో, మారిపోయిన జీవనశైలితో మనం అనేక రోగాల బారిన పడుతున్నాం. అందుకే రోగాలు మన దరి చేరకుండా శారీరకంగా ఆరోగ్యంగా ఉండడం కోసం కచ్చితంగా వ్యాయామం చేయాలి. అయితే ఆ వ్యాయామాన్ని కష్టంగా భావించకుండా, ఇష్టంతో చేస్తే అది మనకు అలవాటుగా మారుతుంది.

# యువతను వేధిస్తున్న మైగ్రేన్ తలనొప్పి.. ఈ చిన్న చిట్కాలతో చెక్ పెట్టండి..?

ప్రస్తుతం యువతను వేధిస్తున్న సమస్యల్లో మైగ్రేన్ ఒకటి. ఒత్తిడి లైఫ్, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, స్క్రీన్ టైమ్ పెరగడం, నిద్రలేమి.. తదితర కారణాల వల్ల యువతలో మైగ్రేన్ ఒకటి. నార్మల్?గా వచ్చే తలనొప్పి తొందరగానే తగ్గిపోతుంది. కానీ మైగ్రేన్ వచ్చిందంటే మాత్రం.. గంటల నుంచి రోజుల పాటు ఇబ్బంది పెడుతూనే ఉంటుంది. మైగ్రేన్ నొప్పితో పాటు వికారం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి. ఒత్తిడి, డీ- హైడ్రేషన్, మారుతున్న జీవనశైలి వంటి అనేక కారణాలు మైగ్రేన్ కు దారితీయవచ్చు. ఇంతకీ, మైగ్రేన్ తలనొప్పిని తగ్గించుకోవాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలి? పరిశోధనలు ఏం చెబుతున్నాయి? అనే వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. మైగ్రేన్ సమస్య నుంచి ఎలా బయటపడాలి.. ప్రతి 20 నిమిషాలకు కళ్లకు విరామం ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. ప్రతి 20 నిమిషాలకోసారి స్క్రీన్ నుంచి దూరంగా వెళ్లండి. కనీసం 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఇతర వస్తువులను చూడండి. ఇలా చేయడం మీకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. అలాగే రోజుకు 200 మిల్లీగ్రాముల కంటే తక్కువ కెఫిన్ కలిగిన కాఫీ, టీ లాంటివి తాగాలని చెబుతున్నారు. ఒత్తిడి హార్మోన్లను అధిగమించడానికి శ్వాస వ్యాయామాలు, యోగా సాధన వంటివి చేయాలని సూచిస్తున్నారు. ంశ్రీబనీ ఖీవజీట "బరువు తగ్గాలంటే ఈ డ్రింక్ బెస్ట్.. కిలోలు కిలోలు తగ్గుతారు!" మరోవైపు మైగ్రేన్ తలనొప్పి నుంచి ఉపశమనం పొందాలంటే ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. తాజా పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకుంటూ.. ప్రాసెసింగ్ ఫుడ్స్, ప్యాకేజింగ్ ఫుడ్స్, అధిక చక్కెర, కెఫిన్ ఎక్కువగా ఉండే పదార్థాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. దాంతోపాటు రోజువారి వంటలలో వాడే నూనెల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా లినోలెయిక్ యాసిడ్ అనే పాలీ అన్ శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్ తక్కువగా ఉండే నూనెలు వాడేలా చూసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.





# సినిమా



# దీపికా యాక్షన్ లోకి దిగేదప్పుడే!



ఇండియన్ సినిమాలో మోస్ట్ అవెయిటెడ్ సినిమాగా తెరకెక్కుతున్న సినిమా ౦౦22లీ౦6. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా పాన్ ఇండియా డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఈ సినిమా వస్తోంది. పుష్ప2 తర్వాత బన్నీ నుంచి, జవాన్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టు పై అనౌన్స్‌మెంట్ నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. రంగంలోకి హాలీవుడ్ టెక్నీషియన్లు ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోకుండా అట్లీ ఈ ప్రాజెక్టును తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం భారీ క్యాస్టింగ్ తో పాటూ హాలీవుడ్ టెక్నీషియన్లను కూడా రంగంలోకి దించారు అట్లీ. ప్రస్తుతం ప్రొడక్షన్ లో ఉన్న ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతుంది. అల్లు అర్జున్ ఈ సినిమా షూటింగ్ లో పాల్గొంటుండగా బాలీవుడ్ సూపర్ స్టార్ దీపికా పదుకొణె ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. యాక్షన్ సీన్స్ చేయనున్న దీపికా ఇండియన్ సినీ చరిత్రలో అతిపెద్ద సినిమాల్లో ఒకటిగా తెరకెక్కుతున్న ఈ మూవీ లో దీపికా క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా ఉంటుందని, ఈ సినిమాలో దీపికా పలు యాక్షన్ సీన్స్ కూడా చేయనున్నట్టు సమాచారం. తాజా సమాచారం ప్రకారం దీపికా ఈ సినిమా షూటింగ్ ను నవంబర్ నుంచి మొదలుపెట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీ కోసం దీపికా 100 రోజుల డేట్స్ ను కేటాయించారని సమాచారం. కెరీర్ లోనే నెవర్ బిఫోర్ రోల్..నవంబర్ నుంచి దీపికాపై యాక్షన్ సీక్వెన్స్ తో పాటూ మరికొంత డ్రామాను తెరకెక్కించనున్నారట అట్లీ. ౦౦22లీ౦6లో దీపికా క్యారెక్టర్ నెవర్ బిఫోర్ లా ఉంటుందని, సినిమాలో ఆమె క్యారెక్టర్ కోసం స్పెషల్ వారియర్ లుక్ ను వెపన్స్ తో రూపొందించినట్టు తెలుస్తోంది. అల్లు అర్జున్ త్రిపాత్రాభినయం చేస్తున్న ఈ సినిమాలో పలు లుక్స్ లో కనిపించనున్నారు. 2027 రిలీజ్ కు సన్నాహాలు 2026 సెప్టెంబర్ లోపు ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ను పూర్తి చేసి 2027 సెకండాఫ్ లో ౦౦22లీ౦6 మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా కోసం బన్నీ తన టైమ్ ను మాత్రమే కేటాయించకుండా స్పెషల్ కేర్ తీసుకుని మూవీని పూర్తి చేస్తున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# సూపర్ హిట్ మూవీ.. 'క్యారెక్టర్ లెస్' వివాదం!

కళ్యాణి ప్రియదర్శన్ ముఖ్య పాత్రలో డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో రూపొందిన మలయాళ చిత్రం 'లోకా చాప్టర్ : 1 చంద్ర' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి వారం రోజుల్లోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్ళు సాధించిన ఈ సినిమా లాంగ్ రన్‌లో రూ.200 కోట్లకు మించి వసూళ్ళు సాధిస్తుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్‌తో పాటు నస్లెన్ , శాండీ, అరుణ్ కురియన్ , చందు సలీంకుమార్, నిశాంత్ సాగర్ , రఘునాథ్ పలేరి , విజయరాఘవన్ , నిత్యశ్రీ, శరత్ సభ నటించారు. ఈ సూపర్ హీరో సినిమా లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో అత్యధిక వసూళ్ళు సాధించిన సినిమాగా నిలిచింది. ఈ మధ్య కాలంలో థియేట్రికల్ రిలీజ్ అవుతున్న పెద్ద సినిమాలు సైతం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవుతున్నా ఈ సినిమా మాత్రం కేవలం రూ.30 కోట్లతో రూపొంది రూ.200 కోట్ల దిశగా పరుగులు పెట్టడం విశేషం. జాన్వీ కపూర్ పరమ్ సుందరి వివాదం సాధారణం హిట్ అయిన సినిమాలకు ఏదో ఒక రకంగా విమర్శలు ఎదురు కావడం కామన్ విషయం. ఏ సినిమా అయినా ఏదో ఒక చిన్న తప్పు లేదా లోపంతో ఉంటుంది అంటారు. కొన్ని రోజుల క్రితం వచ్చిన బాలీవుడ్ మూవీ పరమ్ సుందరి సినిమాలో మలయాళ అమ్మాయిలను తక్కువ చేసి చూపించారని, వారిని చిన్నచూపు చూసే విధంగా సినిమాలో హీరోయిన్ పాత్ర ఉందనే విమర్శలు వచ్చాయి. కేరళ మొత్తం ఈ విషయం గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. అయితే జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో వసూళ్ళు సాధించలేదు. సినిమాకు నెగటివ్ టాక్ వచ్చింది. దాంతో సినిమాలోని ఆ వివాదాస్పద విషయం జాతీయ స్థాయికి వెళ్లలేదు. కానీ లోకా సినిమాకు సంబంధించిన వివాదం జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. లోకా చాప్టర్




1 సూపర్ హిట్ లోకా సినిమాలో ఒకానొక సీన్‌లో బెంగళూరు అమ్మాయిలు క్యారెక్టర్ లెస్ అనే డైలాగ్ ఉంటుంది. అలాంటి వారిని పెళ్లి చేసుకోను అన్నట్లుగా ఒక పాత్ర డైలాగ్ ఉంది. ఆ డైలాగ్ ఇప్పుడు కన్నడ జనాలకు తీవ్ర ఆగ్రహం ను తెప్పించింది. బెంగళూరు అమ్మాయిలను అంత మాట అంటూ చెప్పిన ఆ డైలాగ్‌ను వెంటనే తొలగించడంతో పాటు, దర్శకుడు, చిత్ర యూనిట్ సభ్యులు అంతా క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. మొత్తం కన్నడ జనాలను అవమానించినట్లుగా ఆ డైలాగ్ ఉంది అంటూ చాలా మంది రోడ్డు ఎక్కుతున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఇప్పటికే బెంగళూరు అంటే ఒక చెడ్డ ప్లేస్ అన్నట్లుగా చూపిస్తున్నారు, అక్కడకు వెళ్లి చెడి పోయినట్లుగా చాలా మంది ఫిల్మ్ మేకర్స్ కథలు రాసుకుంటున్నారు. అందుకే ఈ విషయాన్ని వదిలి పెట్టబోము అంటూ కన్నడిగులు అంటున్నారు.




# 'ఘాటీ' కథ..అనుష్క పాత్ర ఇలా!

అనుష్క ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'ఘాటీ'కి రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దర్శకుడు ఈ చిత్రాన్ని కొన్ని యధార్థ సంఘటనలు ఆధారంగా తీసుకుని తెరకెక్కించారు అన్నది అధికారికం. ఆంధ్రా-ఒడిశా బోర్డర్ లో సాగే కథగా క్లారిటీ వచ్చేసింది. అయితే అందులో అసలు కథ ఏంటి? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. రిలీజ్ వరకూ కూడా స్టోరీ కి సంబంధించి ఏదీ బయటకు రాదు. అతికొద్ది మంది దర్శకులు మాత్రమే స్టోరీ గురించి ముందే రివీల్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో 'ఘాటీ' అసలు కథేంటి అన్న దానిపై ప్రేక్షకుల్లో సస్పెన్స్ మొదలైంది. ఘాటీలంటే కూలీలు: ఈ నేపథ్యంలో క్రిష్ రిలీజ్ కు ముందే ఆ సస్పెన్స్ కు తెర దించేసారు. ఆయనే స్వయంగా కథని రివీల్ చేసారు. ఇది ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో సాగే కథ ఇది. అక్కడ ఓ కొండ నీడలో ఉండే మరో కొండపై శీలావతి రకం గంజాయి పెరుగుతుంది. దాన్ని మోసే కూలీలనే ఘాటీ అంటారు. అదంతా ఓ ప్రపంచం. వాళ్ల సంస్కృతి, జీవన విధానం గురించి తెలుసుకున్న తర్వాత ఈ కథని సినిమాగా తీస్తే బాగుంటుం దనిపించింది. గుర్తింపు మనుగడ అనే థీమ్ చుట్టూ సాగే కథగా పేర్కొన్నారు.ఆయన చెప్పిన ఆలోచన నుంచే: కథలో బలమైన భావోద్వేగాలుంటాయన్నారు. చాలా క్లిష్టమైన కథని చాలా , సినిమాటిక్ పద్దతిలోనే చెప్పే ప్రయత్నం చేసానన్నారు. 18 ఏళ్ల దర్శకుడిగా తన అనుభవాన్ని రంగరించి ఈ సినిమా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కథా ఆలోచన చెప్పింది చింతకింది శ్రీనివాసరావు. ఆయన చెప్పగానే ఎంతో సహజంగా అనిపించిందన్నారు. అందులో శీలావతి పాత్రకు అనుష్క గ్రేస్, నడవడిక, ఇమేజ్ సరిపోతాయని ఎంపిక చేసామన్నారు. క్రిష్ కథలు ఎడ్యుకేట్ చేస్తుంటాయి: క్రిష్ కమర్షియల్ చిత్రాల దర్శకుడు కాదు. ఆయనకంటూ ఓ స్టైల్ ఉంది. కెరీర్ ఆరంభం నుంచి ఆయన ప్రస్థానం అలాగే కొనసాగుతుంది. 'గమ్యం', 'వేదం', 'కృష్ణం వందే జగద్గురం ', 'కంచె', 'కొండ పొలం' ఇలా ఏ సినిమా తీసుకున్నా? ఆ కథలన్ని వాస్తవ జీవితాల నుంచి పుట్టినవే. ఆయన కథా వస్తువుకు ఆధా రం వాస్తవ జీవితాలే. ఆ కథల కోసం క్రిష్ ఎంపిక చేసుకునే పాత్రలు కూడా అంతే రియలిస్టిక్ గా ఉండేలా చూసుకుంటారు. కమర్షియల్ గా క్రిష్ సినిమాలు వందల కోట్లు వసూళ్లు తీసుకు రాకపోవచ్చు. గొప్ప ఎంటర్ టైనర్లు కాకపోవచ్చు. కానీ మురగదాస్ చెప్పినట్లు క్రిష్ సినిమాలు ఎడ్యుకేట్ చేస్తుంటాయన్నది వాస్తవం.



# బాస్టియన్ కు బై బై.. ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న శిల్పా శెట్టి!

: బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి దంపతులు ఈ మధ్యకాలంలో వరుసగా వార్తల్లో నిలుస్తున్నారు. ఎప్పుడు ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటూ హాట్ టాపిక్ గా నిలుస్తున్న ఈ జంట తాజాగా మరోసారి వార్తల్లో నిలిచారు. తాజాగా తమ ఫేమస్ రెస్టారెంట్ ని మూసివేస్తున్నట్టు ప్రకటించి హాట్ టాపిక్ గా మారారు. మరి ముంబైలో ఎంతో ఫేమస్ అయిన రెస్టారెంట్ ని శిల్పా శెట్టి దంపతులు ఎందుకు మూసివేస్తున్నారు.. ? అప్పుల కారణంగానే రెస్టారెంట్ ని మూసి వేస్తున్నారా.. ?లేక కొత్త బిజినెస్ లోకి అడుగు పెట్టబోతున్నారా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి సినిమాల్లోనే కాదు వ్యాపార రంగంలో కూడా రాణిస్తోంది.అలా ఇప్పటికే పలు వ్యాపారాలను స్టార్ట్ చేసిన శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి బిజినెస్ లో సక్సెస్ అయింది. కానీ గత కొద్ది రోజుల నుండి ఈ జంట తరచూ చిక్కుల్లో పడుతోంది. ఈ మధ్యనే ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త శిల్పా శెట్టి దంపతులు తనను మోసం చేశారని, రూ.60 కోట్లు నష్టపోయానంటూ వాళ్ల మీద కేసు పెట్టిన సంగతి మనకు తెలిసిందే. అయితే ఈ కేసు సంగతి మరువకముందే మరోసారి వార్తల్లో నిలిచారు ఈ జంట. తాజాగా శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలకు సంబంధించిన 'బాస్టియన్' అనే రెస్టారెంట్ ని గురువారం రోజు మూసివేస్తున్నట్టు తన సోషల్ మీడియా ఖాతా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా ప్రకటించింది శిల్పా శెట్టి. తన బాస్టియన్ రెస్టారెంట్ గురించి చెబుతూ.. "బాస్టియన్ మాకు ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఈ రెస్టారెంట్లో మాకు మర్చిపోలేని అందమైన క్షణాలు ఎన్నో ఉన్నాయి. ఎన్నో సంతోషాలను అందించిన ఈ రెస్టారెంట్ వేదిక ఇకపై మూత పడనుంది. ఈ రెస్టారెంట్లో చివరిసారిగా అనగా గురువారం రోజు ఒక పెద్ద వేడుక నిర్వహిస్తున్నాం. ఈ వేడుకలో మా సన్నిహితులు, వ్యాపార భాగస్వాములు అందరూ పాల్గొంటారు. ఈ వేడుకతో కొత్త అనుభవాలతో త్వరలోనే మీ ముందుకు వస్తాను" అంటూ ప్రకటించింది.అయితే శిల్పా శెట్టి ప్రకటన క్షణాల్లో వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్లు ఇదేంటి ఈ హీరోయిన్ తన రెస్టారెంట్ ని ఎందుకు మూసివేస్తోంది..దానికి కారణాలేంటి అని చర్చించుకుంటున్నారు. ముంబైలో ఉండే ఫేమస్ రెస్టారెంట్లలో శిల్పా శెట్టికి సంబంధించిన బాస్టియన్ రెస్టారెంట్ కూడా ఒకటి.ఈ రెస్టారెంట్ కు ముంబైలో ఏకంగా ఆరు బ్రాంచ్ లు ఉన్నాయి. అలాంటి ఈ ఫేమస్ రెస్టారెంట్ ని శిల్పా శెట్టి దంపతులు మూసి వేయడానికి కారణం ఏంటో తెలియాల్సి ఉంది. అయితే తాజాగా బాస్టియన్ రెస్టారెంట్ ని మూసివేస్తున్నట్టు తెలిపిన ప్రకటనలో త్వరలోనే కొత్త అనుభవాలతో మీ ముందుకు వస్తానని తెలిపింది కాబట్టి శిల్పా శెట్టి దంపతులు మళ్లీ ఏదైనా కొత్త బిజినెస్ స్టార్ట్ చేయబోతున్నారా అనే అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ రెస్టారెంట్ మూసి వేయడానికి అసలు కారణం ఏంటో తెలియాల్సి ఉంది.చాలా రోజుల నుండి సినిమాలకు దూరంగా ఉంటున్న శిల్పా శెట్టి వివాదాల ద్వారా మాత్రం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నిలుస్తోంది.



## రైతు సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించిన చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పోడూరు:సెప్టెంబర్ 4: కూటమి ప్రభుత్వ పాలనలో రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసి, రైతుల సమస్యలను గాలికి వదిలేశారని రాష్ట్ర మాజీ మంత్రి, పీఐసీ సభ్యులు గౌరవ శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆరోపించారు. ఎరువుల ధరలు అధికంగా ఉండగా, ఇన్‌పుట్ సబ్సిడీ లేకపోవడం, పంట నష్టపరిహారం ఇప్పటివరకు ఇవ్వకపోవడం, బీమా సబ్సిడీ లేకపోవడం వంటి అంశాలను ఆయన వివరించారు. ఆచంట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా వందలాది ఎకరాలు ముంపు బారిన పడ్డాయని, నారుమల్లు కుళ్ళిపోవడంతో రైతులు అదనపు పెట్టుబడి భారం ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "రైతులకు నష్టపరిహారం ఇప్పటివరకు చెల్లించకపోవడం దారుణంఅని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ, "యూరియా కొరత కారణంగా రైతులు క్యూలో నిలబడి కొనుగోలు చేస్తున్నారు. దీనిపై ప్రశ్నించగా, 'భోజనానికి వెళ్లినప్పుడు క్యూలో నిలబడతాం, ఇది కూడా అట్లాంటిదే' అనే వ్యాఖ్యలు చేయడం సరికాదు" అని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఈ నెల 9వ తేదీన గౌరవ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లాల వారీగా ఆర్డీఓలకు వినతిపత్రాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని చెరుకువాడ రంగరాజు పిలుపునిచ్చారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జక్కం చెట్టి చంటి, గూడూరి దేవేంద్రుడు, నల్లిమిల్లి బాబిరెడ్డి, కర్రి వెంకటనారాయణ రెడ్డి, వాసు, కర్రి వేణుబాబు, సుంకర సీతారాం, బుర్ర రవికుమార్, ఇళ్ల లక్ష్మి చంద్రిక, గుబ్బల ఉషారాణి, జక్కం శెట్టి శ్రీరాములు, కోట వెంకటేశ్వరరావు, దంపన బోయిన బాబురావు, పోతుమూడి రామచంద్రరావు, చిటికెన బాబి, చింతపల్లి గురు ప్రసాద్, పులిదిండి వెంకటేశ్వర్లు, గుబ్బల వీరబ్రహ్మం, గుడాల చంటి, వీధి ప్రవీణ్, భూపతి రాజు శ్రీనివాస్ రాజు, దొంగ దుర్గాప్రసాద్, కీర్తి తాతాజీ, పడాల అబ్బు, కుక్కల సూరిబాబు, గణేశుల సుబ్బారావు, ముత్యాల నాగేశ్వరరావు, పెచ్చేటి సత్యనారాయణ, కుక్కల కిరణ్, దొమ్మేటి రాంబాబు, వాళ్ల రాజారావు, రావి నాగరాజు, రావి రత్నకుమార్, కొవ్వూరి చిన్న రెడ్డి, నారిన బాబులు, ఏనుగుపల్లి వరప్రసాద్, గొట్టుముక్కల ఏసురత్నం, మేడిచర్ల పండు తదితరులు.



## భీమవరం 24, 26వ వార్డులో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం సెప్టెంబర్ 04 గణేష్ నవరాత్రుల మహోత్సవ వేడుకల్లో అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించడం భగవత్ సేవతో సమానమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం 24వ వార్డు చిన్న అప్పారావు తోటలో శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి 17వ వార్షిక మహోత్సవంలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే



అంజిబాబు ప్రారంభించారు. మహా నివేదనకు పూజలు చేసి హారతులు ఇచ్చారు. గత 17 ఏళ్లుగా సంప్రదాయ బద్దంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామాయణం శ్రీను, యర్రా నాని, నక్కా గోవింద్, గాజులా శ్యామ్, కమిటీ సభ్యులు బోగవరపు మహేష్, ఎలుబండి సతీష్, చింత ధనుష్, చింత తారక్, వడ్డి ఫణి, సోమధుల మోష తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా భీమవరం 26వ వార్డు గంగానమ్మ గుడి ఎదురుగా గనిశెట్టి వారి వీధిలో యువ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కతారి ప్రభాకర్, గనిశెట్టి సీతారాం, లావేటి ప్రసాద్, రోహిత్, కిషోర్, సురేష్, ఓం సాయి, జేమ్స్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరు సొసైటీని అభివృద్ధి చేసిన ఘనత శ్రీరంగనాధరాజు దే

ఆచంట :సెప్టెంబర్ 4 ఆచంట నియోజకవర్గం ఆచంట మండలంలోని వల్లూరు సొసైటీ ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రివర్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు దే అని వల్లూరు మాజీ సొసైటీ అధ్యక్షులునారిన వీరా వెంకట సత్యనారాయణ (బాబులు) తెలిపారు,ఆయన మాట్లడుతూ ప్రస్తుతసొసైటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ గారు పాల్గుని వైసీపీ హయం లోని అయిదేళ్లలో ఒక్క ట్రాక్టర్ గాని, టార్పాల్ గాని ఇవ్వలేదని ఆరోపించడం హాస్యస్పాదంగా ఉందని అన్నారు,వైసీపీ హాయంలో వల్లూరు సొసైటీ 2019-2024 కాలంలో 4కోట్లు నుండి 12కోట్లు ఆదాయం పెంచమని గుర్తు చేశారు,ఎంతమందికి ఎన్ని రకాలుగా ఏ పరికరాలు రైతులకు అందించమో లిస్ట్ మా దగ్గర ఉందనిరైతులను ఏ విధంగా ప్రభుత్వపరంగా రాయితీ లు అందించామో తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు,నియోజకవర్గం లో ఎప్పుడూలేని విధంగా ఎస్సి,




బిసి లకు కూడా సొసైటీ అధ్యక్షులు గా మాజీ మంత్రి శ్రీ రంగనాధరాజు గారు నియమించారని తెలిపారువల్లూరు రాజకీయ చరిత్రలోసొసైటీ అధ్యక్షులుగా కాపుల ను నియమించిన ఘనత శ్రీరంగనాధ రాజు గారిదే అని స్పష్టం చేశారు,వల్లూరు గ్రామంలో వైసీపీ గ్రామ కమిటి అధ్యక్షులు గా పెచ్చెట్టి సత్యనారాయణ ను నియమించినట్లు వైసీపీ మండల కన్వీనర్ జక్కంశెట్టి చంటి తెలిపారు×ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నేతలు సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర పీఏసీ మెంబర్,మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాల మేరకు గ్రామ కమిటీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో 20మందితో గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు,వైసీపీ సీనియర్ నేతలు కర్రి వేణుబాబు, ,ఏనుగుపల్లి వరప్రసాద్, కూసుమె సత్యనారాయణ, బూల ప్రసాద్, మట్టా శివన్నారాయణ, కాపవరపు ఇస్సారావుఆయిల సాయిబాబు గాజులపాటి కాంతారావు కాండ్రేగుల శ్రీను కొమ్ముల గోపాల కృష్ణరాగాన శ్రీను పంది అప్పారావు నేలపూడి అబ్బులు కంబాల సత్యనారాయణ తదితరులు పాల్గున్నారు

## భీమవరం 28వ వార్డులో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం సెప్టెంబర్ 04 భీమవరం 28వ వార్డు వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. నేటి యువతలో దైవ భక్తి ఎంతో పెరిగిందని, సంప్రదాయ బద్దంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సతివాడ నవీన్ కుమార్, ఆవిడి శ్రీనివాస్, విజ్జురోతి రాఘవులు, చిన్న కర్లేపల్లి శ్రీనివాస్ రాజు, ఎకుల దుర్గారావు, ఎకుల దానయ్య, అంబోతుల విజయ రాము, అంబోతుల రాము, బొడ్డు మావుళ్ళు, కర్రి రమేష్, వేములవాడ నరసింహ మూర్తి, బుజ్జి, జడ నజీర్, జయంత్, పవన్, మావుళ్ళు, నవీన్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారంతణుకు అత్తిలి ఇరగవరం గ్రామాలలోఐదు గంటల కరెంటు అంతారాయం



.తణుకు : సెప్టెంబర్ 4 (ఆంధ్ర రేఖ,జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )తణుకు పట్టణ పరిధిలోని పాతూరు, సజ్జాపురం మరియు అత్తిలి మండల పరిధిలోని అత్తిలి సబ్ స్టేషన్లలో మరియు తణుకు రూరల్ మండల పరిధిలో అత్తిలి సబ్ స్టేషన్లలో లైన్స్ మరమత్తులు మరియు నిర్వహణ నిమిత్తం 05 తేదీ (శుక్రవారం) ఉదయం 09 గంటల నుండి మద్యాహ్నం 02 గంటల మద్య క్రింద తెలిపిన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని కావునవినియోగదారులందరు గమనించి సహకరించాలనితణుకు పట్టణ పరిధి : హౌసింగ్ బోర్డు కాలనీ, ఇరగవరం కాలనీ, అక్కయ్య నగర్, శివబాలాజీ నగర్, రెడ్డి అండ్ రెడ్డి లేఔట్ , హరి ప్రియా నగర్, కొమ్మెచెరువుగట్టు పల్లాలమ్మ నగర్, మున్సిపల్ ఆఫీసు ఏరియా, ఐక్యా నగర్,మరియు కనకవర్ష ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును ప్రజలు ఈ అత్తిలి మండలం అరవల్లి, దంతుపల్లి, గుమ్మంపాడు, అత్తిలి కొంత గ్రామం మరియు పాలి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునుతాడేపల్లి గూడెం డివిజన్, డివిజనల్ ఇంజినీర్,ఎన్ డి . కె. నరసింహ మూర్తిపత్రికాప్రకటనద్వారాతెలియజేశారు.

## 9 కోట్లు బిటి రోడ్లు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చే శంకుస్థాపన

మొగల్తూరు,సెప్టెంబర్ 04, మొగల్తూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పంచాయతీ రాజ్ (ప్రాజెక్ట్స్) ద్వారా రూ. 9 కోట్లు వ్యయంతో గురువారం మొగల్తూరు నుండి కొప్పర్రు వరకు శేరేపాలెం మీదుగా నిర్మించబోయే బిటి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత మొగల్తూరు మండలంలోని నీటితిప్ప మరియు జగన్నాధపురం గ్రామాలలో సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, కొల్లాటి గోపికృష్ణ, గుబ్బల నాగరాజు, మైల వసంతరావు, వలవల నాని, నిప్పులేటి తారకరామారావు, వాతాడి కనకరాజు, పులపర్తి సూర్యనారాయణ, పాల రాంబాబు, ముత్యాల రాంబాబు, నడుంపల్లి శ్యామ్, సుబ్బరాజు, కొప్పునీడి ఏసు, కుక్కల రవి, అలాగే జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




# అత్తిలి రైల్వే స్టేషన్‌లో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్, రెండు రోజులలో ఉత్తర్వులు

ఈ నెలలోనే నర్సాపురం-చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పొడిగింపుపై ప్రకటన

జీఎస్టీ స్లాబులు తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం కేంద్ర మంత్రి వర్మ.విశాఖ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుకు ఎటువంటి నష్టం లేదు, ప్రైవేటీకరణ ఆరోపణలు నిరాధారం

- కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



భీమవరం సెప్టెంబర్ 04)నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ జాతీయ రహదారుల నిర్మాణం, కొత్త రైల్వే ప్రాజెక్టుల సాధనపై దృష్టి సారించినట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. భీమవరంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీఎస్టీ తగ్గింపు, విశాఖ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు పైన, వందే భారత్, అత్తిలిలో ఎక్స్ప్రెస్ రైళ్లకు హాల్ట్ సాధించడం, కలెక్టరేట్ నిర్మాణంపై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ జాతీయ రహదారుల నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయల నిధులు సాధించామని, 2,500 కోట్లతో చేపట్టాలనుకున్న ఎన్‌హెచ్ 165 వయా భీమవరం బైపాస్ రోడ్డు ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చాయని అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ఆర్ రేట్లు పెంచడంతో ప్రాజెక్టు వ్యయం రూ. 3,200 కోట్లకు పెరిగిందని, అదనంగా పెరిగిన రూ. 700 కోట్లకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా అంగీకరించారని శ్రీనివాస వర్మ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం 3200 కోట్లతో డిపిఆర్ కూడా సిద్ధమైంది అన్నారు. ఈ నెలలోనే నర్సాపురం- చెన్నై వందే భారత్చెన్నై-విజయవాడ వందే భారత్ రైలును నరసాపురం వరకు పొడిగించాలని రైల్వే మంత్రిని, రైల్వే ఉన్నతాధికారులను కలిసి పలుమాలు చర్చించడం జరిగిందన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల ఆలస్యమైనప్పటికీ, అన్ని సమస్యలను పరిష్కరించామని, ఈ నెలలోనే నరసాపురం నుంచి చెన్నై వరకు వందే భారత్ రైలు పొడిగింపుపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. అత్తిలి రైల్వే స్టేషన్ లో రెండు ఎక్స్ప్రెస్ లకు హాల్ట్అత్తిలి రైల్వే స్టేషన్‌లో కరోనా మహమ్మారి తర్వాత ఎక్స్ప్రెస్ రైళ్లు ఆగడం లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారని, వారికి ఇచ్చిన హామీ మేరకు తాను రైల్వే ఉన్నతాధికారులతో చర్చించానని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. తన విజ్ఞప్తికి స్పందించిన రైల్వే శాఖ అధికారులు పూరీ-తిరుపతి మరియు కాకినాడ-చెన్నై సర్కార్ ఎక్స్ప్రెస్‌లు అత్తిలిలో హాల్ట్ ఇచ్చేందుకు అధికారులు అంగీకరించారని, రెండు రోజుల్లో ఈ విషయంపై ఉత్తర్వులు విడుదల అవుతాయని ఆయన వెల్లడించారు. నరసాపురం-అరుణాచలం వీక్లీ స్పెషల్ ఎక్స్ప్రెస్ రైలును మరో నెల పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారని, ఈ రైలును రెగ్యులర్ రైలుగా మార్చాలని తాను చేసిన విజ్ఞప్తికి సానుకూల స్పందన వచ్చిందని, అరుణాచలం రైలుకు రెగ్యులర్ రైలుగా అనుమతి లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలోని భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లను 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రమంత్రి వర్మ తెలిపారు. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ. 26 కోట్లు కేటాయించిందని, అదనంగా మరో రూ. 18 కోట్లు మంజూరు చేయించామని ఆయన పేర్కొన్నారు. అలాగే, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ షెడ్ రహదారి నిర్మాణానికి రూ. 7.50 కోట్లు మంజూరు చేయించామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. జీఎస్టీ భారీగా తగ్గించటం చారిత్రిక నిర్ణయంజీఎస్టీ అమలులో మార్పులు, సంస్కరణలు తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్లుగానే, జీఎస్టీ కౌన్సిల్ స్లాబులను తగ్గించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. ఈ నిర్ణయం సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. నిత్యావసర వస్తువులు, వాహనాలు, వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ భారీగా తగ్గించామని ఆయన వివరించారు. ఆరోగ్య భీమాపై జీఎస్టీ తొలగింపుఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించిన కేంద్ర ప్రభుత్వం, ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య భీమా, వ్యక్తిగత భీమాలపై ఉన్న 18% జీఎస్టీని పూర్తిగా తొలగించిందని, ఇది అభినందనీయమని మంత్రి వర్మ పేర్కొన్నారు.

# నమస్తే కార్యక్రమం గురించి అవగాహన సదస్సు

రాయచోటి(విజయసారథి):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాం భారత ప్రభుత్వం యొక్క నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ పథకం అని ఇది పారిశుద్ధ్య కార్మికుల భద్రత మరియు గౌరవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. నమస్తే ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ జి.రవి, పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్ సి.వెంకట రమణ, నవజీవన ఆర్గనై?సేషన్ మునిసిపల్ నమస్తే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జివి సుబ్రహ్మణ్య బాబు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో ఉన్న స్క్రాప్ షాపుల యజమానులకు పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నమస్తే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పట్టణంలో వేస్ట్ పికర్స్ చెత్త కుప్పల్లో, రోడ్లు పక్కన, ఇతర ప్రాంతాల్లో కొంతమంది జీవన ఉపాధి కోసం ప్లాస్టిక్ బాటిల్స్, ఇనుప వస్తువులను , ప్లాస్టిక్ వస్తువులను సేకరించి వాళ్ల జీవన ఉపాధి కోసం స్క్రాప్ షాపుల వద్దకు వెళ్లి అమ్మడం జరుగుతుంది అలాగే రాగ్ పికర్స్ వీరు వీధుల్లో రోడ్డు పక్కన మరియు ఇతర ప్రాంతాల్లో బట్టలు, గోనెలు వంటి వ్యర్థాలను సేకరించి స్క్రాప్ కొట్టులకి అమ్మి జీవనోపాధి కొనసాగిస్తుంటారు. వీరి కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా జీవనాన్ని కొనసాగించిన కార్మికులను సురక్షితమైన, భద్రత కొరకు మరియు గౌరవప్రదంగా గుర్తించి మురికి కాలువల్లో చెత్తకుప్పల్లో మరియు పెద్ద పెద్ద డ్రైనేజీల్లో ఇలా ప్రమాదకరమైన పనులను తగ్గించి యాంత్రిక (మెకనైజ్డ్) పద్ధతులను ప్రోత్సహించడం వీరికి తగిన శిక్షణ అందించడం ద్వారా వారి పనిని సంస్థగతీకరించడం.వెనకబడి ఉన్న వర్గాల నుండి వచ్చిన చాలామంది పారిశుద్ధ్య కార్మికులకు మేలు చేయడం అనేది ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ పథకం సామాజిక న్యాయం సాధికారిత మంత్రిత్వ శాఖ ద్వారా అమల చేయబడుతుంది.కావున సానిటరీ ఇన్స్పెక్టర్ గారు స్క్రాప్ షాపు యజమానులకు తమ వద్దకు ఇలా రోడ్లపై చెత్త కుప్పల్లో మరియు ఇతర ప్రాంతాల్లో ఏరుకొని వచ్చినా వేస్ట్ పీకర్స్ మరియు రాగ్ పిక్చర్స్ కార్మికులు వచ్చిన వారి బయోడేటా సేకరించి వారి పేరు మరియు అడ్రస్ మున్సిపల్ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. స్క్రాప్ యజమానులు తప్పకుండా వారిని గుర్తించి ఆ

# ప్రైవేటీకరణ ఆందోళనలు సరికాదు

## విశాఖ ఉక్కు ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం

## కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

ఏలూరు,సెప్టెంబరు4: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల బారి నుంచి లాభాల బాట పట్టించేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ అనవసర ఆందోళనకు దిగడం సరికాదన్నారు. అలా అయితే నిధులు ఇచ్చి ఎందుకు కాపాడుతామని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ చేస్తారంటూ పార్టీల నాయకులు అర్థంలేని ఆరోపణలు మానుకోవాలన్నారు. కేంద్రం రూ.11,500 కోట్లు- ఇచ్చింది నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను కాపాడేందుకే. స్టీల్ ఎ÷-లాంట్ భవిష్యత్ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు అందరూ సహకరించాలి. ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకుల సహకారంతో ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం అని అన్నారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవు. జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న సాహసోపేత నిర్ణయంతో విప్లవాత్మక మార్పులు వస్తాయి. సాధారణ ప్రజల జీవన స్థితిగతుల్లో సమూల మార్పులు రానున్నాయి. రెండు స్లాబ్‌లతో రానున్న రోజుల్లో మరింత వెసులుబాటు- కలగనుంది. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, జాతీయరహదారులపై ప్రత్యేక దృష్టి సారించాం. 165వ జాతీయ రహదారి విస్తరణకు రూ.3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైంది. త్వరలో నరసాపురం - చెన్నై వందే భారత్ రైలు ప్రారంభం కానుంది. నరసాపురం - అరుణాచలం ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులరైజ్ చేస్తాం. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా కలెక్టరేట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాసవర్మ తెలిపారు.



# ఈ - పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి(విజయసారథి):ఈ-పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా పశుసంవర్దక శాఖ అధికారి రవి కుమార్ తో కలిసి డివిజన్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్ర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ - పంట నమోదు కార్యక్రమం పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ - 2025 సీజన్ కు గాను ఈ-పంట నమోదు కార్యక్రమం జూలై 15 వ తేదీ నుంచి ప్రారంభం అయిందన్నారు. ఈ సీజన్ లో పంట వేసిన, పంట వేయని అన్ని భూములను ఈ పంట యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. 13.48 లక్షల సర్వే నంబర్ లో ఉండే పంట వేసిన, వేయని భూములను సెప్టెంబర్ 30 లోపు రైతు సేవా కేంద్రాల్లో పని చేసే అధికారులు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,72,000 సర్వే నెంబర్ లోనీ భూములను సర్వే చేసి పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలోని అధికారులు తమ పరిధిలోని రైతుల




భూముల వివరాలను తప్పకుండా నమోదు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ- పంట నమోదు కార్యక్రమం ను సీరియస్ గా తీసుకొని సెప్టెంబర్ 30 లోపు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో చాలా గ్రామాలు ఈ- పంట నమోదు లో వెనుకబడి ఉన్నాయని శ్రద్ధ చూపాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ - పంట నమోదు కార్యక్రమంను వేగవంతం అయ్యేలా చూడాలన్నారు.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి(విజయసారథి):ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు గురవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ తోడ్పాటుకు నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ (ఎన్ ఎఫ్ ఎన్ ఎం) కింద కొత్త గ్రామాల ఎంపిక చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 291 గ్రామం సంఘాలలో ప్రకృతి వ్యవసాయం జరుగుతుండగా ఎన్ ఎఫ్ ఎన్ ఎం క్రింద 726 పంచాయితీలను ఎంపిక చేసామని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పాత గ్రామాలను మరియు కొత్త గ్రామాలను కలుపుతూ 300 క్లస్టర్స్ గా ఎంపిక అయిందన్నారు. ఈ పంచాయతీలలో ఒక పంచాయితీకి 125 మంది రైతులు 50 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానాలు పిఎండిఎస్, ఏటీఎం,ఏ మోడల్స్ పై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖలో భాగంగా నవధాన్యాల సాగు (పిఎండిఎస్) వేయడం వల్ల భూమి సారవంతంగా ఏర్పడి ఎక్కువ దిగుబడి వస్తుందని ఈ నవధాన్యాలను కట్ చేసి పశువులకు పశుగ్రాసంగా ఉపయోగించడం వల్ల పశువులలో రోగ నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉండి పాల ఉత్పత్తి పెరిగి పాలల్లో వెన్న శాతం కూడా పెరుగుతుందని రైతులు కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. ఉద్యాన శాఖలో భాగంగా మోడల్ ఏ గ్రేడ్ మోడల్ లో అన్ని రకాల పండ్ల మొక్కలను వేసుకోవడం వల్ల కూడా రైతుకు అదనంగా ఆదాయం వచ్చిందని రైతులు వివరించారు. నవధాన్యాలు (పిఎండిఎస్) సాగు చేయడం వల్ల భూమికి రసాయనిక ఎరువులు వాడకం తగ్గిందని రైతులు కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడం వల్ల రైతుకు ఖర్చు తగ్గిందని రైతులు తెలియజేయడం జరిగింది. డ్వాక్రా మహిళా సంఘాల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ (మిశ్రమ పంట విధానం) ఏటీఎం మోడల్స్, ఇన్పుట్స్ కి కావాల్సినటువంటి ఆర్థిక సహాయాన్ని లోన్స్ రూపంలో రైతులకు అందించాలని సూచించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించే విధంగా అందరూ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాద్ రావు, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, పిడి ఏపీఎంఐపి సతీష్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, రైతులు పాల్గొన్నారు.




# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు ఊరట

## దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షాతిరేకాలు

## మీడియాతో బిజెపి అధ్యక్షుడు మాధవ్

మచిలీపట్నం,సెప్టెంబరు4:నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళుతుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. దీని వల్ల చిరు వ్యాపారులు, రైతులకు ఎంతో ఊరట లభించనుందని చెప్పారు. బందరులో తొలి జనసంఘ్ సమావేశం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మచిలీపట్నం బిజేపీ బలంగా ఉన్న ప్రాంతమని.. అందువల్ల మనం శక్తి ప్రదర్శించే సమయం ఆసన్నమైందన్నారు. విదేశీ కూల్ డ్రింక్స్ బహిష్కరించి.. బందరు బాదం మిల్క్ తాగాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా స్వదేశీ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటు-ందని.. ఆందోళ చెందవద్దంటూ వారికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ వస్తువుల మార్కెటింగ్‌కు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గించటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ. 48 వేల కోట్ల బారం పడుతుందన్నారు. యూరియా సరఫరాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు ఉంటే తాము వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. యూరియా అంశంలో వైసీపీ నేతలు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వీఐపీ పాసులు జారీ చేసే దుస్థితికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ దిగజారారంటూ వ్యంగ్యంగా అన్నారు. ప్రదాని మోదీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

# మల్లి పూడి గ్రామంలో మిషన్ శక్తి అవగాహన కార్యక్రమం



పెనుమంట్ర ,సెప్టెంబర్ 4: పెనుమంట్ర మండలం మిషన్ శక్తి 10 రోజుల అవగాహన కార్యక్రమం భాగంగా, మల్లిపూడి గ్రామంలో మహిళల కోసం చైతన్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు బాల్యవివాహాల నిషేధ చట్టం?2006 మరియు పాక్సో చట్టం గురించి వివరించారు.బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. బాల్యవివాహం జరిపినవారికి, అలాగే వివాహానికి సహకరించినవారికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు ?1 లక్ష జరిమానా విధించబడుతుందని తెలియజేశారు.కుటుంబ ఆరోగ్యంపై మహిళల పాత్రను హైలైట్ చేస్తూ, ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది, అభివృద్ధి చెందుతుంది" అనే సందేశాన్ని అందించారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.అవసర సమయంలో సహాయం పొందేందుకు ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 ల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏ. కృష్ణకుమారి, సూపర్వైజర్ పి. వరలక్ష్మి, డి డబ్ల్యు సి ఆర్ ఏ సి బి. విజయలిత, డి డబ్ల్యు సి ఆర్ ఏ మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో మహిళల చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం మైలురాయిగా నిలిచింది.

# అద్దేపల్లి కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పాలకొల్లు :సెప్టెంబర్ 4 శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల పాలకొల్లు నందు 04వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ముందుగా డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరంజరిగిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని,ఉన్నత విలువలతో కూడిన,పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడైన డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు.ప్రతి వ్యక్తి తాను ఎదగటానికి తోడ్పడిన తన జీవితంలో ఉన్నతస్థాయికి చేరటానికి మార్గనిర్దేశం చేసిన గురువును మర్చిపోకూడదన్నారు.గురువు శిష్యులను తమ కన్నబిడ్డలకంటే ఎక్కువ ఆదరణ, ప్రేమను అందించి వారు ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి తాను నిచ్చెనమెట్లుగా మారతారన్నారు.అటువంటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ విద్యార్థులే ముందుడి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు చేయటం వారికి గురువులు పట్ల ఉన్న భక్తితత్పరత అర్థమౌతుందన్నారు.

# ఐఎఫ్‌ఆర్ -2026 నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి

## నగర పరిధిలోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్




ఇఇవిశాఖపట్టణం(విజయసారథి): వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ మధ్యలో జరగనున్న ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) - 2026 నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని, ఇప్పటి నుంచే సంబంధిత పనులను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో ఐఎఫ్ఆర్ సమన్వయ కమిటీ సభ్యులైన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీ అజిత, కమాండర్ వై.కె. కిశోర్, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 - 20 వరకు ఐఎఫ్ఆర్ తో పాటు, మిలాన్ వేడుకలు కూడా జరుగుతాయని, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలని సూచించారు. రాష్ట్రపతి, దేశ ప్రధాని, ఇతర ప్రముఖులతో పాటు, సుమారు 135 దేశాల నుంచి ప్రతినిధులు ఐఎఫ్ఆర్ వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఎన్.హెచ్.ఏ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్ తదితర సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను నవంబర్ రెండో వారంలోపు పూర్తి చేయాలని నిర్దేశించారు. రోడ్లు, డ్రెయిన్లు, కాలువల ఆధునికీకరణ, ప్రస్తుతం పోర్టు రోడ్డులో మారుతీ జంక్షన్ వద్ద చేపడుతున్న వంతెన, కల్వర్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆయల్, గ్యాస్ పైప్ లైన్ల మార్పులు, కేబుళ్ల మార్పు, ఇతర ప్రక్రియలను ప్రణాళికాయుతంగా చేపట్టాలని చెప్పారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సీపీ పేర్కొన్నారు.సమావేశంలో ఇండియన్ నేవీ, పోలీసు, ఎన్.హెచ్.ఏ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులతో పాటు, జిల్లా అధికారులు ఆదిశేషు, లక్ష్మణరావు, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో జరిగేదంతా పారదర్శక పాలన

ఉంగుటూరు, సెప్టెంబర్ 4 కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే పాలనంత పారదర్శకంగా ఉంటుందని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఉంగుటూరు మండలం కాకర్లమూడి గ్రామంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. గ్రామ సర్పంచ్ నౌదు వెంకటరావు, కూటమి నాయకులు కన్నూరి శ్రీనివాస్, కాళ్ళ మహంకాళ రావు, నల్లజర్ల వెంకటరామారావు, దొంకా కోటేశ్వరరావు, కొల్లి అడివేరావు, వీఆర్వో సుబ్బారావు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఏ. మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com